17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 06 మార్చి 2024 | పేజీలు 10

## రాప్తాడులో వైసిపికి
# ఎదురు దెబ్బ

- వైసీపీకి ఎదురుగాలి
- రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీకి దెబ్బ మీద దెబ్బ

- రామగిరి, రాప్తాడు, ఆత్మకూరు మండలాల నుంచి 35కుటుంబాలు తెదేపాలోకి చేరికలు
- ఎన్నికల లోపు వైసీపీ ఖాళీ కావడం ఖాయం
- మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ప్రతి రోజు ఏదో ఒక గ్రామానికి చెందిన నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు. తాజాగా రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన వైకాపా నాయకులు దొడ్డివల లక్ష్మీనారాయణ, గోపి, పార్థ, అరవింద్ మరియు అదే పంచాయతీ పరిధిలోని శేషంపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కొక్కే శివ, ఉప్పర నరసింహులు, తదితర 6కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే రాప్తాడు

మిగతా 3లో

## హెడ్ కానిస్టేబుళ్లను మార్చమన్న ఉత్తర్వులు బేఖాతరు

# మేమే మారము!!




- ఏళ్ల తరబడి తాడిపత్రిలో మకాం వేసి కోట్ల డబ్బు జమ చేసినట్లు ఆరోపణలు
- వీరిపై ఎన్నికల కమిషన్ను ఆశ్రయించిన రాజకీయ నేతలు
- ఉన్నతాధికారులంటే లెక్కలేనితనమా లేక..?
- ఏ అధికారి చెబితే మార్పు ఉంటుందని ప్రశ్న

**జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ల బదిలీ తంతు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆ ఇద్దరు కానిస్టేబుల్ లను మార్చమని స్వయానా జిల్లా అధికారి ఉత్తర్వులను జారీ చేశారు. ఆయన ఉత్తర్వులను తుంగలోకి తొక్కి ఇప్పటివరకు కనీసం వారిని బదిలీ చేసిన పాపాన పోలేదు. ఈ వ్యవహారమంతా ఎవరి కనుసన్నల్లో సాగుతోందా అని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. వారి వెనక ఉండి మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తున్న వారెవరో అర్థం కాని పరిస్థితి ప్రస్తుతం జిల్లా పోలీసు శాఖలో నెలకొంది.**

తాడిపత్రి రూరల్, మేజర్ న్యూస్

స్వయానా ఉన్నతాధికారి ఉత్తర్వులు ఇచ్చినా వారి మార్పు జరగలేదు అంటే వారి వెనక ఉండి మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతున్న ఆ షాడో అధికారి ఎవరో బహిర్గతం అవుతుందని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.
వారికి ఆ అధికార పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి పూర్తి అండదండలు ఉండడంతోనే వారి వ్యవహారం మొత్తం సాఫీగా సాగిపోతోందని పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నారు. ఇతర శాఖలలో ఇలాంటి వ్యవహారం కొనసాగిన అది వేరే విధంగా ఉండేదేమో గాని పోలీసు శాఖలో ఇలాంటి వ్యవహారం కొనసాగుతుండడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారిని ముందుండి నడిపిస్తున్న ఆ షాడో అధికారి ఎవరంటూ పోలీసు శాఖలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. జిల్లాలో హాట్ టాపిక్గా మారిన ఈ తంతులో జిల్లా ఉన్నతాధికారి కూడా కల్పించుకుని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. వారి వెనక డబ్బు వ్యవహారం దాగి ఉందా? లేక మరో కోణం ఏదైనా ఉందా? అని పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఉత్తర్వులు అందించిన వాటిని బహిర్గతం కాకుండా తొక్కి పెట్టిన ఆ అధికారి ఎవరంటూ పెద్ద ఎత్తున ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వారికి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయా లేక పోలీసు శాఖలోనే ఉన్నతాధికారుల అండదండలు భారీ ఎత్తున ఉన్నాయా అంటూ పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.

02 పేజీలో

## నేడు కళ్యాణదుర్గం మండలంలో
# పర్యటించనున్న నారా భువనేశ్వరి



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

టిడిపి తలపెట్టిన నిజం గెలవాలి యాత్రలో భాగంగా బుధవారం నారా భువనేశ్వరి కళ్యాణదుర్గం మండలంలో పర్యటించానున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జైలులో ఉన్నప్పుడు మనస్థాపంతో మృతి చెందిన కుటుంబాలను భువనేశ్వరి గారు పరామర్శించునున్నారు. ఇందులో భాగంగా.. మధ్యాహ్నం 3.30 గంటలకు కళ్యాణదుర్గం ఏం కొండాపురం 4 గంటలకు ముద్దినయనపల్లి 5.35 ఎం కొత్తూరు గ్రామంలో పర్యటించానున్నారు.

# ద్విసభ్య కమిటీ 'ఢీ'

- నీ ప్రతాపమా...? మా ప్రతాపమా...?
- కొలిక్కి"రాణి "సింగనమల పంచాయతీ.!

## బండారు శ్రావణిశ్రీని బోణి కొట్టనిస్తారా!





బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్

ఆ నియోజకవర్గ అత్యంత కీలక నియోజకవర్గం ఆశావాహులు ఎక్కువమంది ఉన్నప్పటికీ అధిష్టానం పేరు పరిశీలించి ప్రకటిస్తే సమస్య సద్దుమణుగుతుందని అందరూ భావించారు. అయితే అనుకున్నదొకటి అయిందొక్కటి అన్నట్లుగా తయారైంది సింగనమల నియోజకవర్గం టీడీపీ పరిస్థితి. కప్పను కరవమంటే కప్పకి కోపం... విడవమంటే పాముకు కోపం... అన్నట్లుగా తయారైంది సింగనమల టిడిపి అభ్యర్థి విషయం. వివరాల్లోకి వెళ్ళినట్లయితే శింగనమల నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా బండారు శ్రావణి శ్రీని ప్రకటించడంతో... ద్విసభ్య కమిటీ కాస్త షాక్కు గురైందని చెప్పవచ్చు.ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఐదు సంవత్సరాలుగా ఆర్థికంగా అండగా ఉంటూ కార్యకర్తల మధ్య పార్టీని కాపాడుతూ వస్తూ మొన్న జరిగిన యువగళం పాదయాత్రలో జోరు పెంచుతూ నియోజకవర్గమంతా సక్సెస్ఫుల్ చేయడంలో ద్విసభ్య కమిటీ పాత్ర ప్రముఖంగా కనిపించింది. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన బండారు శ్రావణిశ్రీకి సహకరించేందుకు నేరుగా చంద్రబాబు దిశ కమిటీ సభ్యులను

02 పేజీలో

## 1500 మంది దాటితే అనుబంధ
# పోలింగ్ కేంద్రం

**జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**



పుట్టపర్తి మేజర్ న్యూస్:

ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఉన్న పోలింగ్ కేంద్రానికి అనుబంధంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలను తు.చ.తప్పకుండా పాటిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఓటర్ల జాబితా రూప కల్పన, పోలింగ్ కేంద్రాల కేటాయింపు తదితర అంశాలపై చర్చిం చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ కొండయ్య, ఆ నియోజకవర్గ ఎన్నికల అధికారులు పుట్టపర్తి భాగ్య రేఖ, కదిరి వంశీకృష్ణ, మడకశిర గౌరీ శంకర్, ధర్మవరం తాహసిల్దార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల జాబితాను అత్యంత పారదర్శకంగా రూపొందించామని, రాజకీయ పార్టీలు, ప్రజల సహకారంతో ఎన్నికల ప్రక్రియను కూడా సమర్ధంగా నిర్వహిస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సలహాలు, సూచనలు అందజేయాలని ఈ సందర్బంగా కలెక్టర్ పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో కూడా

మిగతా 03

04

### త్వరితగతిన
# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



## తండ్రి గెలుపు కోసం తనయుడు జోరుగా ప్రచారం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి గెలుపు కోసం తనయుడు హర్షవర్ధన్ రెడ్డి ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సార్ కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని ప్రభుత్వం నుంచి మంచి పథకాలు వస్తాయని ఆయన తెలిపారు. ప్రచారం జోరుగా నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రచారం ముందుకు సాగించారు. మంగళవారం హర్షవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి హర్షవర్ధన్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంబాయి రమేష్ నాయుడు, బ్రహ్మానంద రెడ్డి, కాసా చంద్రమోహన్, బొంబాయి బ్రదర్, అవుకు రాజు రామ్మోహన్, సోషల్ మీడియా కన్వీనర్ పటాన్, డిపుల్ శంకర ఓగేటి శ్రీరంగాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ మెడికల్ కళాశాల స్నాతకోత్సవం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాల స్నాతకోత్సవాన్ని బుధవారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. మెడికల్ కళాశాలకు సంబంధించి 2018 బ్యాచ్కు చెందిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ కోరుకొండ బాబ్జి, జిల్లా కలెక్టర్ ఎం గౌతమి, అడిషనల్ డి ఎం ఈ డాక్టర్ రఘునందన్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

## నర్సింగ్ సూపరింటెండెంట్ బదిలీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ మంజులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను మదనపల్లి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి బదిలీ చేసినట్లు తెలిపారు. ఇటీవల ఆమెపై వచ్చిన ఫిర్యాదులను ఆధారంగా చేసుకుని ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ అందించిన నివేదికలను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు పంపించామని ఆయన ఆదేశాల మేరకు బదిలీ ఉత్తర్వులను అందించినట్లు వెల్లడించారు.

## వేసవి కాలంలో ఉపాధి కూలీలకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా అధికారుల ఆదేశం మేరకు మంగళవారం మధ్యాహ్నం బెలుగుప్ప ఎంపిడిఓ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేయుచున్న టెక్నికల్ అసిస్టెంట్స్ మరియు కంప్యూటరు ఆపరేటర్లతో షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, రాబోయే వేసవి కాలంలో పని ప్రదేశంలో ఉపాధి హామీ వేతన దారులకు తీసుకోవాల్సిన చర్యలు, 2023-2024 ఆర్థిక సంవత్సరంనకు ఇంకనూ పెంచుకోవాల్సిన మ్యాండేస్, ఎస్సీ, ఎస్టీ వేతన దారులకు పనులు కల్పించుట మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశంలో ఎంపిడివో సుబ్బ రాజు, ఏపీవో భాగ్య లక్ష్మి పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్స్ అరవింద్, స్వాతి, నాగేంద్రప్ప, సూర్య ప్రకాష్, విజయ కుమార్, కంప్యూటరు ఆపరేటర్స్ శ్రీ లక్ష్మీ, నిర్మల, అనిల్ కుమార్ పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల కిడ్నాప్ కేసులో జైలు శిక్ష

### రూ. 2 వేల జరిమానా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చిన్న పిల్లల కిడ్నాప్ కేసులో సంచలన తీర్పు. మూడేళ్ల జైలు శిక్ష రెండువేల జరిమానాన్ని విధించిన కోర్టు. 2017 వ అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రిలో ఎం. జయచంద్ర వయస్సు 6 సంలు, తండ్రి రామాంజి, మసీదు కొట్టాలు, అనంతపురము అను అబ్బాయిని కనగానపల్లి మండలము, తూంచెర్ల గ్రామానికి చెందిన కొలిమి కుతిజ ప్రస్తుత నివాసం కొడిమి కొట్టాలు, అనంతపురము రూరల్ మండలము అను ఆమె బాలుడిని కిడ్నాప్ చేసిన కేసులో కొలిమి కుతిజ పై అనంతపురము టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదుచేయడం జరిగినది. ఈ కేసును విచారించిన మొదటి అడిషనల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ పవిత్ర విచారణ జరిపి, నేరము రుజువు అయినందున మంగళవారం ముద్దాయి కొలిమి కుతిజకు 3 నెలలు జైలు శిక్ష మరియు రూ. 2000 లు జరిమానా విధించడమైనది. ఈ కేసు లో ముద్దాయికి శిక్ష పడే విధముగా కృషి చేసిన ఏ పి పి వై. సుచిత్ర అనంతపురము టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సాలప్ప, జగదీష్, . కుమార్ లను అనంతపురము అర్బన్ డి.ఎస్.పి అభినందించడం జరిగినది.

# పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం మంజూరు

### ఉరవకొండ డివిజన్లో 33,617మంది రైతులకు రూ.48.5కోట్లు విడుదల



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గతేడాది ఖరీఫ్లో భాగంగా డివిజన్ స్థాయిలో రైతులు సాగు చేసిన పంటలు తీవ్ర వర్షాభావం నెలకొనడంతో దెబ్బతిన్నాయని, పంట దిగుబడులు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసినట్లు ఉరవకొండ డివిజన్ వ్యవసాయ సహాయక సంచాలకురాలు పద్మజ తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన పంట నష్ట పరిహారం వివరాలను ఏడివి పద్మజ మంగళవారం వెల్లడించారు. ఉరవకొండ డివిజన్లో ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాలకు పంట నష్టపరిహారం వర్తిస్తుందని పేర్కొన్నారు. ఉరవకొండ డివిజన్ పరిధిలోని ఉరవకొండ మండలంలోని 5,655మంది రైతులకు రూ.9.23కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. వజ్రకరూర్ మండలంలోని 11,208మంది రైతులకు రూ.17.26కోట్లు, విడపనకల్ మండలం 3777 మంది రైతులకు రూ.4.67కోట్లు, గుంతకల్ మండలానికి చెందిన 12,973 మంది రైతులకు రూ.17.34కోట్లు పంట నష్టపరిహారం మంజూరైనట్లు వెల్లడించారు. కూడేరు మండలం లోని 5820మంది రైతులకు రూ.7.48కోట్లు పంట నష్టపరిహారం ప్రకటించి నట్లు చెప్పారు. ఉరవకొండ నియోజకవర్గంలోని కరువు ప్రాంతాలుగా ప్రకటించిన ఉరవకొండ, విడపనకల్, వజ్రకరూర్, కూడేరు మండలాల్లోని 26,460మంది రైతులకు రూ.38.64కోట్లు ప్రభుత్వం కరువు సాయం ప్రకటించిందన్నారు.

కరువు జిల్లా అనంతపురంలోని 1,69,970మంది రైతులకు రూ.251.21కోట్ల పంట నష్ట పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పంట నష్టపరిహారాన్ని రైతుల ఖాతాలకు జమ చేయనున్నట్లు పద్మజ తెలిపారు.

## టిటిసి పరీక్షల ఫలితాలు విడుదల

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టెక్నికల్ టీచర్ సర్టిఫికేట్ (టిటిసి) 2023 పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి వరలక్ష్మి మంగళవారం తెలిపారు. హెచ్టిటిపిఎస్://డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. బి ఎస్ సి. ఏపీ. జీవోవి.ఇన్ లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థుల పాస్ సర్టిఫికెట్లు డిఈజీ ఏపీ అమరావతి కార్యాలయం నుండి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిన వెంటనే మరలా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తామని తెలిపారు.

## ఇంగ్లీష్ పేపర్ 2 కు 450 మంది విద్యార్థులు గైర్హాజరు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ 2 పరీక్ష కు మంగళవారం 450 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల విభాగం కన్వీనర్, జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వెంకట రమణ నాయక్ తెలిపారు. జనరల్ విద్యార్థులు 16,534 మందికి గాను 16,140 మంది హాజరయ్యారని, 392 మంది గైరహాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు 1372 మందికి గాను 1306 మంది హాజరయ్యారని, 66 మంది గైరాజరైనట్లు తెలిపారు. పరీక్షల్లో ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను డీఈసీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, తనిఖీ చేసినట్లు తెలిపారు.

## ద్విసభ్య కమిటీ "ఢీ"

మొదటి పేజీ తరువాయి

పిలిపించి మాట్లాడినా ఫలితం లేకుండా పోయింది. ఆమె కాకుండా ( బండారు శ్రావణి శ్రీ )అభ్యర్థిని మీరు ప్రకటించినా సరే, లేదా ద్విసభ్య కమిటీ ఇచ్చిన జాబితాలో ఒక అభ్యర్థిని ప్రకటిస్తే మేము ముందుండి గెలిపిస్తామని ద్విసభ్య కమిటీ సభ్యులు సవాల్ విసురుతున్నారు..

### నీ ప్రతాపమా....మా ప్రతాపమా...!



శింగనమల అభ్యర్థిగా బండారు శ్రావణిని ప్రకటించిన తరువాత రెండు రోజుల క్రితం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటి మడుగు కేశవరెడ్డి ఇంటికి వెళ్లారని . అయితే ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా సహకరించాలని... బండారు శ్రావణి శ్రీ కోరినట్లు సమాచారం. అయితే దీనిపై స్పందించిన కేశవరెడ్డి గతమంతా అవమానాలు పాలు చేసి.. ఇప్పుడు ఏమి తెలియనట్లు మాట్లాడుతున్నావ్.మా కార్యకర్తలు మా వర్గం నాయకుల్ని ఇబ్బంది పెట్టడమే కాకుండా మమ్మల్ని నవ్వులు పాలు చేసిన చరిత్ర నీకు దక్కిందని... ఆరు నూరైనా... తగ్గేదేలేదన్నట్లుగా కేశవరెడ్డి వ్యవహార శైలి కనిపించిందని తెలుగు తమ్ముళ్లు మాట్లాడుకుంటున్నారు.

### బండారు శ్రావణిశ్రీని బోణీ కొట్టనిస్తారా?

2019 ఎన్నికల్లో 47 వేల పైచిలుకు ఓట్లతో ఓడిపోయిన బండారు శ్రావణి కి, సెంటిమెంట్ సింగనమల ప్రజలు ఈసారైనా బోణి కొట్టనిస్తారా... లేక వర్గ పోరుతో ఆమెను ఇబ్బంది పెడతారా. అన్నదానిపై తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయుడు ఒకవేళ పార్టీని ధిక్కరించి ఆమెకు సహకారం అందించకపోతే కూడా బండారి శ్రావణి శ్రీ గెలుపు ఓటములపై పార్టీ శ్రేణులు బేరీజు వేసుకుంటున్నట్లు సమాచారం.

### పట్టు విడవని కేశవుడు

సింగనమల పంచాయతీ పై పలుమార్లు జిల్లాస్థాయి నాయకులు చెప్పినప్పటికీ, పార్టీ అధినేత చంద్రబాబుతో కూడా రెండుసార్లు కలిసినప్పటికీ, తన ధిక్కార స్వరాన్ని వినిపిస్తూనే ఉన్నారు కేశవరెడ్డి, వీలైతే ఒక అభ్యర్థిని పెట్టిన బండారు శ్రావణి ఓడించేందుకు సిద్ధంగా ఉన్నవని, పార్టీ బాగోగులు పట్టించుకోని మీకు ఓట్లు వేస్తే అంతకంటే ద్రోహం లేదని ఆయన అన్నారు.

### శ్రావణి చుట్టూ ఆర్థిక నేరగాళ్లు.?

సింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ చుట్టూ ఆర్థిక నేరగాళ్లు చేరి.. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నాయకులను పక్కన పెట్టే విధంగా.. ఆర్థిక నేరగాళ్లు కొందరు చేరి బండారు శ్రావణి శ్రీ కి ద్విసభ్య కమిటీ సభ్యులపై, మరి కొందరిపై అపోహలు కల్పించే విధంగా చిత్రీకరించడంలో వారు సక్సెస్ అయ్యారని తెలుగు తమ్ముళ్లు చర్చించుకోవడం గమనార్హం.

## మేము మారము!!

మొదటి పేజీ తరువాయి

ఈ అంశంపై బలం చేకూరేలా నాలుగు రోజుల క్రితం సూర్య దినపత్రిక కథనం ప్రచురించినా ఇప్పటివరకు కనీస చర్యలు తీసుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారుల కనుసన్నల్లోనే ఈ వ్యవహారం కొనసాగుతోందని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. హెడ్ కానిస్టేబుళ్లపై ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా లేక వారిని బదిలీ చేస్తారా అనే అనుమానం కలుగుతోంది. ఏళ్ల తరబడి తాడిపత్రిలో తిష్ట వేసిన ఆ ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు అక్రమ ఆస్తుల సంపాదనలో ముందు వరుసలో ఉన్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి అండదండగా ఉన్న వారే పూర్తిస్థాయిలో సహకారం అందించడం ద్వారా వారు ఈ స్థాయికి చేరారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. వీరి అంశంపై రాజకీయ నాయకులు ఎన్నికల కమిషన్ను సంప్రదించి ఫిర్యాదు కూడా చేశారని అయినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి వ్యవహారం సాగడం గురించి పెద్ద ఎత్తున విమర్శల పాలు అవుతున్నారు. వాటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం...

## వేడి నీటిలో చేయి పెట్టి చిన్నారికి గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రుద్రంపేటలో ప్రమాదవశాత్తు వేడి నీటిలో చేయి పెట్టి చిన్నారికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో జ్ఞానేశ్వరి అనే చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## నేత్రదానం

### సాయిట్రస్ట్ ద్వార ఎల్.వి ప్రసాద్ కు నేత్రదానం చేసిన కె.సాయి కిషోర్ కుటుంబ సభ్యులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అరవింద నగర్ లోని సత్యసాయి కళ్యాణ మంటపం లో మేనేజర్ గా పని చేస్తున్న కె.సాయి కిషోర్ అనే వ్యక్తి హఠాత్తుగా గుండె పోటు తో మృతి చెందిగా ఈ విషయం తెలుసుకున్న సాయి ట్రస్ట్ సిబ్బంది మృతుని కుటుంబ సభ్యులను సంప్రదింఛి నేత్రదానం పై అవగాహనా కల్పించారు. అనంతరం సాయి ట్రస్ట్ ద్వార ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ కు నేత్రదానం చేయుటకు వారు అంగీకరించారు. అనంతరం ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ చెందిన ఆప్తమాలిక్ అసిస్టెంట్ నాగరాజు ఆధ్వర్యంలో రెండు నేత్రాలను సేకరించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రశంస పత్రాన్ని అందచేయడం జరిగింది.



## ఉరవకొండలో వైయస్సార్ జెండా

# ఎగురవేస్తాం

### విజయ సంకల్ప యాత్రకు భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

### ఇల్లు ఇల్లు తిరిగి సంక్షేమ పథకాల గురించి తెలియజేద్దాం

### యువజన నాయకులు వైఎస్ఆర్సిపి పార్టీ జోనల్ ఇంచార్జ్ ప్రణయ్ రెడ్డి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఈసారి ఉరవకొండ నియోజకవ ర్గంలో వైయస్సార్ జెండాను ఎగరవేస్తామని, ఎవరు వచ్చినా ఎన్ని చెప్పినా విజయం తమదేనంటూ, నాలుగున్నర సంవత్సరాల పాటు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కనపడలేదని వైఎస్ఆర్సిపి పార్టీ జోనల్ ఇంచార్జ్ ప్రణయ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం నందు విజయసంకల్ప యాత్రను ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ చిన్న మచ్చన్న, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, జడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు శివలింగప్ప, శ్రీనివాసులు లతో కలిసి విజయ సంకల్ప యాత్రను ప్రారంభించారు. ముందుగా యువ నాయకుడు ప్రణయ్ రెడ్డికి పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం శ్రీ ఎర్రి తాత దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడినుండి తగ్గుపర్తి, రామ సాగరం, అంకంపల్లి, దుద్దేకుంట, కోనంపల్లి, తదితర గ్రామాల మీదుగా వందలాది మోటార్ సైకిల్ ర్యాలీ, కార్లలో కాలువ పల్లి గ్రామానికి చేరుకోవడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి ఉరవకొండలో వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేద్దామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి, ఇంటింటికి వెళ్లి తెలియజేయలని, రాబోయే 45 రోజులు చాలా కీలకమని కావున ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## 1500 మంది దాటితే అనుబంధ పోలింగ్ కేంద్రం

మొదటి పేజీ తరువాయి



భాగస్వామ్యం కావాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల సంఖ్యను అనుసరించి జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎక్కడైనా ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో అనుబంధ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు ఎలాంటి కొరత లేకుండా సిబ్బందిని సంసిద్ధం చేయడం జరిగిందన్నారు.

ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలన నిర్వహించడం జరుగుతోందన్నారు. డెత్, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుండి 100% తొలగించడం జరిగిందన్నారు. ( చేంజ్ లొకేషన్ ,19 రావడం జరిగింద పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించి ప్రతిపాదనలను ఎన్నికల కమీషన్ కు పంపిస్తామన్నారు. 1,450 నుంచి 1,500 మధ్య ఓటర్లు ఉంటే సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతోందన్నారు. ఒకే కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ స్టేషన్ లో ఓటు వేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు త్వరలో ఎన్నికల సంబంధించిన ప్రతి అంశంపై వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని, ఆయా కార్యక్రమాలకు రాజకీయ ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు. అందరి సహకారంతో రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని

# జయించాలి

### మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పదవ తరగతి చదువుకునే విద్యార్థులు పరీక్షలు అంటే భయాన్ని వీడాలని, మానసిక ఒత్తిడిని తెచ్చుకోకుండా, ప్రణాళిక బద్ధంగా పాఠ్యాంశాలపై తమ దృష్టిని కేంద్రీకరించాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అదిగమించాలన్న అంశంపై మంగళవారం డాక్టర్ విశ్వనాథ రెడ్డి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో రాత్రిపూట విద్యార్థులు ఎక్కువ సేపు చదువుకుండా ప్రశాంతంగా నిద్ర పోవాలని సూచించారు. కేవలం పరీక్షల సమయంలో చదవడం తో ఎలాంటి ప్రయోజనం చేకూరదన్నారు. ఏడాది పొడవునా బోధన అంశాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. విద్యార్థులు టీవీలు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, ప్రతిరోజు పోషక విలువలతో కూడిన భోజనం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఒత్తిడికి గురైతే మానసిక ఆరోగ్యం తెచ్చుకొని ఇబ్బందులు పడతారన్నారు. పరీక్షల్లో తప్పిపోతే కుంగిపోయి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. ఏవైనా మానసిక అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని, సమస్య ముదిరే వరకు అలసత్వం ప్రదర్శించరాదని చెప్పారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విశ్వనాథ్ డాక్టర్ పావని తో కలిసి ప్రశాంతమైన నిద్ర... ఆరోగ్యం పై ప్రభావం అన్న అంశంపై అవగాహన కల్పించారు. నిద్రలేమి వలన అనేక మానసిక సమస్యలు తలెత్తుతాయని, కోపం, చికాకు, ఆకలి తగ్గడం అంతిమంగా ఆత్మహత్యల వంటి సమస్యలు ఉత్పన్నమయ్య పరిస్థితి లేకపోలేదన్నారు. విద్యార్థులు ప్రతిరోజు 6 నుండి 8 గంటలు బాగా నిద్రపోవాలని, టీ, కాఫీ, మద్యపానం, ధూమపానం, టీవీ, సెల్ ఫోన్ లకు అతుక్కుపోవడం మంచిది కాదని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, పాఠశాల హెచ్ఎం షకీలా భాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాప్తాడులో వైసిపికి ఎదురు దెబ్బ

మొదటి పేజీ తరువాయి

మండలం భోగినేపల్లి గ్రామానికి చెందిన నాగేంద్ర, ముత్యాలప్ప, వన్నూరప్ప, అనిల్, కేశయ్య తదితర 5కుటుంబాలవారు మరియు ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి తిప్పక్క, మాజీ ఉప సర్పంచ్ తిక్కస్వామి, అనిల్, నారాయణ, కుర్లపల్లి చిన్న ఆవన్న, ఎర్రిస్వామి, రామాంజనేయులు, నాగేంద్ర, నారాయణ స్వామి, రామన్న, లక్ష్మన్న, మహేష్, అంగడి మల్లి, లక్ష్మీనారాయణ, రుద్రప్ప, ఈశ్వరయ్య, చిన్న ఈశ్వరయ్య, సోమన్న, చిన్న సోమన్న, కపిరాజు, ధనుంజయ, తిప్పయ్య, గాలి బ్రహ్మయ్య తదితర 25 కుటుంబాలవారు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నాయకులందరికీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో తమ లాంటి నాయకులకు ఏమాత్రం ప్రాధాన్యం లేదని.. కొందరు పెత్తందార్లు చెప్పినట్టే అక్కడ జరుగుతోందన్నారు. అందుకే ఆ పార్టీని వీడినట్టు నాయకులు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి ఏదైనా జరిగిందంటే.. అది పరిటాల సునీత ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. అందుకే తాము టీడీపీలో చేరినట్టు వివరించారు. మరోవైపు మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ వైసీపీ తీరుతో ప్రజలే కాకుండా ఆ పార్టీ నాయకులు కూడా విసిగిపోయారని సునీత అన్నారు. అందుకే ఆ పార్టీలో ఎవరూ ఉండలేకపోతున్నారన్నారు. ఎన్నికల్లోపు రాప్తాడులో వైసీపీ ఖాళీ అవుతుందన్నారు. టీడీపీలోకి చేరాలనుకున్న వారు ధైర్యంగా రావచ్చని.. మీరు ఎవరికీ భయపడాల్సిన పని లేదన్నారు.

## కంప్యూటర్ శిక్షణ ఉద్యోగ అవకాశాలు

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ :** ఏఎఫ్ ఏకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు కంప్యూటర్లో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్న ట్లు డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. నగర శివారులోని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో నిరుద్యోగ యువతీ యువకులకు 60 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. వారికి బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఎం ఎస్ ఆఫీస్, బేసిక్ ట్యాలి, లైఫ్ స్కిల్స్, వర్క్ ప్లేస్ ఎథిక్స్, బేసిక్ స్పోకెన్ ఇంగ్లీష్, కస్టమర్ రిలేషన్ స్కిల్స్ కోర్సులలో నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు 20 నుంచి 35 ఏళ్లలోపు ఉండాలన్నారు. ఇంటర్మీడియట్ పాస్ డిప్లమో పాస్ డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన, ఇంజనీరింగ్ పాస్/ఫెయిల్ అయిన వారు అర్హులని తెలిపారు. ప్రతి ఒక్కరికి శిక్షణ సమయంలో మధ్యాహ్న భోజనం ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందించే శిక్షణ అనంతరం వివిధ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరములకు 73969 50345, 77807 52418 సంప్రదించాలన్నారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకొని ఉపాధి అవకా శములు పొందవలసినదిగా కోరడమైనది.



### శ్రీ ఆంజనేయస్వామి

## విగ్రహ ప్రతిష్టకు విరాళం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపుర ము అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకు న్నారు. రుద్రంపేట పంచాయతీ వికలాంగుల కాలనీ లో శ్రీ ఆంజనే యస్వామి దేవాలయంలో శ్రీ రామ్ భక్త హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతు సహ కారం అందించారు. ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు బూరి విరాళం ప్రకటించారు. మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయాన్ని సందర్శించి ఆలయ కమిటీ సభ్యుల కు రూ. 20,000 వేలు అందజేశారు. జనసేన,టిడిపి పార్టీల ప్రజ ప్రభుత్వ స్థాపనకు శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు కావాలని ప్రార్థించారు. జిల్లా అధ్యక్షులు అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ కి, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు కి ఘనంగా శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లు కిరణ్ కుమార్, నగర కార్యదర్శి కుమ్మర మురళి, ఆకుల అశోక్, వీరమహిళలు అంజలి, వర్షిత, అరుణ, నాయకులు విజయ్ రాయల్,బళ్లారి అనిల్, శ్రీహరి, ఉదయ్ పాల్గొన్నారు.

## "మేము సిద్ధం, మా బూత్ సిద్ధం" కార్యక్రమం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ పరిధిలో పలు డివిజన్ల లో ప్రారంభించడం జరిగింది. ఈ



సందర్భంగా జగన్మోహన్ రెడ్కి ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలను చేసినటువంటి అభివృద్ధిని ప్రతి గడపకు వివరించి జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలపాలని సచివాలయ కన్వీనర్లకు గృహసారథులకు, ప్రతి ఇంటికి వెళ్లి వివరించమని పిలుపుని చ్చారు ఈ దేశంలో పాలనను సులభతరం చేయడానికి సచివాల వ్యవస్థను ప్రజా అవసరాల కోసం తీసుకొచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది సచివాల వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి సచివాలయాలు వేదికలయ్యాయని ఆఫీసులో చుట్టూ తిరిగి రోజులు పోయి వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పాలన అందిస్తున్నందుకు జగన్మోహన్ రెడ్డి గారికి మరోసారి మద్దతు తెలిపేలా ప్రజల వివరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నగరాధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి జెసిఎస్ జిల్లా కన్వీనర్ వెన్నం శివరామి రెడ్డి జె సి ఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఎద్దుల అమర్నాథ్ రెడ్డి జె సి ఎస్ కన్వీనర్లు లక్ష్మన్న మధుసూదన్ గౌడ్ అధ్యక్షులు రమణారెడ్డి కార్పొరేటర్లు సుమతి, లక్ష్మీదేవి మునిశేఖర్ వైసిపి నాయకులు సుహాసిని విజయ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 6వేల మంది అక్క చెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేయించిన పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణ మరియు మండలానికి సంబంధించిన జగనన్న సొంతింటి కల సహకారం చేస్తూ దాదాపుగా 6వేల మందికి అక్క చెల్లెమ్మలకు ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ చేయించి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి అక్క చెల్లెమ్మలకు కానుకగా జగనన్న సొంతింటి కల సహకారం చేస్తూ ముందుకు వెళ్తున్న వ్యక్తి మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అక్క చెల్లమ్మలతో మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాలు శ్రీకారం చుట్టిన జగనన్న మరోసారి ఆశీర్వదించాలని అదేవిధంగా ఎల్లవేళలా మీకు సహకారంగా నిలుస్తున్న నన్ను కూడా మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని మీకు మరింత మంచి చేసే అవకాశం కల్పించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్ భవాని, వైస్ చైర్ పర్సన్ మైమున్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్‌విఆర్ మోహన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకప్ప మరియు అన్ని వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, వార్డ్ ఇన్చార్జులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మరియు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో సాంకేతికతను సమ్మిళితం చేద్దాం

- మాజీ మంత్రి పరిటాల సునీత
- ప్రచారంలో సాంకేతికత.. వినూత్నంగా టీడీపీ కార్యక్రమాలు
- బాబుతో నేను- వాట్సప్ గ్రూపులో చేర్పించేలా ప్రచారం
- ఇంటింటికీ సూపర్-6 టేబుల్ క్యాలెండర్, బాబుతో నేను పాంప్లెట్స్ పంపిణీ
- శ్రేణులకు దిశా నిర్దేశ్యం చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

ఇప్పటికే జనంలోకి విస్తృతంగా వెళ్తున్న రాప్తాడు టీడీపీ శ్రేణుల్ని సాంకేతికత వైపు మళ్లిస్తూ.. ఇంటింటికీ మరింత ఉత్సాహంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించే విధంగా పార్టీ నిర్ణయించింది. ఇందులో భాగంగా మాజీ మంత్రి పరిటాల సునీత తన క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. "బాబు ష్యూరిటీ – భవిష్యత్ కు గ్యారంటీ" "బాబు సూపర్ –6" పథకాల ప్రచారం, "బాబుతో నేను" లాంటి విభిన్న కార్యక్రమాల నిర్వహణ గురించి వివరించారు. నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్యనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ బాబుతోనే నేను అనే కార్యక్రమంలో ఒక క్యూఆర్ కోడ్ స్కానర్‌తో కూడిన ప్రచార పత్రం ఉంటుందని.. దానిని ఇంటింటికీ తీసుకెళ్లి.. ప్రతి ఒక్కరి మొబైల్‌లో స్కాన్ చేయాలని సూచించారు. దీని ద్వారా చంద్రబాబు నాయుడు పాల్గొనే ప్రతి కార్యక్రమం వారికి చేరుతుందన్నారు. అలాగే పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ ఉంటుందన్నారు. అలాగే బాబు సూపర్–6 ద్వారా ప్రతి ఇంటికీ ఎంపిక చేసిన వాలంటీర్స్ వెళ్లి ఆ కుటుంబ సభ్యుల వివరాల్ని నమోదు చేసుకొని, ఆ కుటుంబంలో ఎంతమందికి, ఏ ఏ పథకాల ద్వారా, ఎంతమొత్తం లబ్ది చేకూరుతుందనే విషయం తెలియజేసి టేబుల్ క్యాలెండర్ పంపిణీ చేస్తారన్నారు. ఇవి ప్రతి నిత్యం ఇంట్లో ఉంచుకునేవిధంగా రూపొందించినట్టు చెప్పారు. ఇందులో తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోకు సంబంధించిన వివరాలు, గతంలో చంద్రబాబు చేసిన వాటి గురించి కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన కిట్లను కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్యనాయకులకు అందజేశారు. వీటిని ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత మీదేనని సునీత వారికి సూచించారు.



## త్వరితగతిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికలు – 2024 నేపథ్యంలో గుంతకల్లు మార్కెట్ యార్డులోని గోడౌన్ లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల కోసం త్వరితగతిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం గుంతకల్లు పట్టణంలోని మార్కెట్ యార్డులో సాధారణ ఎన్నికలు – 2024 నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల కోసం గోడౌన్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం కమీషనింగ్ కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. మార్కెట్ యార్డు గోడౌన్ లో అన్ని రకాల సౌకర్యాలు సకాలంలో కల్పించాలని, ఎలాంటి లీకేజీలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాట్ల పూర్తిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి, తహసీల్దార్ శేషపణి, డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్‌పై నిర్లక్ష్యపు నీడ

- పర్యవేక్షిస్తున్న ఏకైక ఉద్యోగి
- ఉద్యోగిని నియమించని నగరపాలక సంస్థ



అనంతపురం నగర శివారులో ఉన్న డంపింగ్ యార్డులో నిర్లక్ష్యపు నీడ వెంటాడుతోంది. పర్యవేక్షణ లేకపోవడం ఉద్యోగులను నియమించకపోవడంతో నిత్యం అనేక సంఘటనలు చోటు చేసుకుంటూ అనేక విమర్శలకు తావిస్తోంది. నగరపాలక సంస్థ పరిధిలో డంపింగ్ యార్డ్ నిర్వహణ కొనసాగుతుండగా అక్కడ విధులు నిర్వహించే ఉద్యోగులు మాత్రం కేవలం ఒక్కరే ఉండడం విశేషంగా మారింది. గతంలో ఇక్కడ వాచ్మెన్ గా వ్యవహరిస్తున్న వ్యక్తి , గత ఏడాది అక్టోబర్ లో మృతి చెందాడు. అప్పటినుంచి నేటి వరకు కూడా మరో ఉద్యోగిని నియమించుకోకుండా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

డంపింగ్ యార్డులో నిత్యం పర్యవేక్షణ అధికారుల పరిశీలనల నేపథ్యంలో కొనసాగాల్సిన అవసరం ఉన్న అధికార యంత్రాంగం ఆ వైపు చూడడం లేదు. కేవలం అక్కడ విధులు నిర్వహించే ఒకే ఒక్క మేస్త్రి అక్కడ విధులు నిర్వహిస్తున్నారు. పూర్తి బాధ్యత అతనిపైనే వదిలేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. మరో ఉద్యోగులను నియమించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత రెండు నెలల నుంచి డంపింగ్ యార్డ్ వెనుక వైపున పొడి చెత్తను డంపు చేస్తుండడంతో అటువైపుగా వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు గత గురువారం చెత్తను అంటించడంతో తీవ్ర అగ్ని జ్వాలలు చెలరేగాయి. గతంలోనూ ఆయా ప్రాంతాల నుంచి వచ్చే వారు డంపింగ్ యార్డ్‌ను అంటించడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. దీంతో చుట్టుపక్కల ఉన్న కాలనీలకు చెందిన వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇతర ఉద్యోగులను నియమించక పోవడం ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో ఈ దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు మొద్దు నిద్రను వీడి డంపింగ్ యార్డ్ కు ఉద్యోగులను నియమించడం నిత్యం పర్యవేక్షణ చేయడం చుట్టుపక్కల కాలనీ వాసులు కోరుతున్నారు.

## రాష్ట్ర అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

### పయ్యావుల విక్రమసింహా

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు విక్రమ సింహ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బూదివర్తి, శ్రీరంగాపురం గ్రామాలలో చంద్రబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పయ్యావుల కేశవ్ కుమారులు విక్రమసింహా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోయ మల్లికార్జున ,జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, మండల మాజీ వైస్ ఎంపీపీ దూద్దేకుంట తిమ్మప్ప, విరుపా పల్లి రాధాకృష్ణ,మండల టిడిపి కన్వీనర్ నరసాపురం ప్రసాద్, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు ధ్యేయమని, రాష్ట్ర ప్రజలందరూ బాగుపడాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడే కావాలన్నారు. రాజకీయంగా అనుభవమున్న నేత, పరిపాలన దక్షిత కలిగిన వ్యక్తి, ఆర్థిక వేత్త ప్రజలందరి గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడే నని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. స్థానిక సంస్థగత ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఉరవకొండలో మరోసారి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేద్దామన్నారు భూదివర్తి, శ్రీరంగపురం, గ్రామాలలో ఇల్లు, ఇల్లు తిరుగుతూ సూపర్ సిక్స్ అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి రావడం జరిగింది.



## తాగునీటి సమస్యను తీర్చిన మెట్టు గోవిందరెడ్డి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో కేగుంటకాలనీ యందు తాగునీటి సమస్య ఉండడంతో ప్రజలం దరూ వైస్ ప్రెసిడెంట్ కేశవరెడ్డిని మరియు సర్పంచ్ వన్నూరమ్మను త్రాగునీరు ఇబ్బందిగా ఉందని అడుగగా వెంటనే స్పందించిన వైస్ ఎంపీపీ రాధా కేశవరెడ్డి, మరియు సర్పంచ్ వన్నూరమ్మ కెంగుంట కాలనీ లో మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు రెండు బోర్ వేయించి, అలాగే పైప్‌లైన్ చేయించి ఆ కాలనీ వాసులకు నీటి సమస్య లేకుండా పుష్కలంగా నీరు అందించారు. కాలనీ ప్రజలందరూ మెట్టు గోవిందరెడ్డికి, కేశవరెడ్డికి సర్పంచ్ వన్నూరమ్మకు వైసీపీ నాయకులు హనుమంతుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎర్రగుంటలో నీటి సమస్య ఉందని అడిగిన వెంటనే వైసీపీ రాయదుర్గం అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఒక్కరోజులోనే బోరు వేయించి పైపులను వేయించి నీరు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు.



## జోరుగా కందికుంట యశోదాదేవి ఇంటింటా ప్రచారం

కదిరి, మేజర్ న్యూస్ :ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కందికుంట యశోదా దేవి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని జోరుగా కొనసాగి స్తున్నారు. మంగళవారం 10వ రోజు 7 వార్డులో ఇం టింటా ప్రచార కార్య క్రమాన్ని కొనసాగిం చారు. ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంది కుంట వెంకటప్రసాద్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎమ్మెల్యేగా కంది కుంట ను గెలిపిస్తే మీ భవిష్యత్తు, కదిరి నియోజకవర్గ అభి వృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని పేర్కో న్నారు. అలాగే చంద్రబాబు నాయుడు ప్రకటించిన 6 హామీ లను అమలు చేయ డం జరుగతుం దన్నా రు. ప్రజలకు మరింతగా అభివృద్ధి, సంక్షేమం పాటు పడుతారని తెలియ జేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, వార్డు ఇంచార్జ్ రాఘవ, అహ్మద్ వలి, నాసిర్ అలీ, గంగాధర్, రవి, రౌఫ, కలాం, నరసిం హ రెడ్డి, శేఖర, కాటం మనోజ్ , శేఖర , గోపురం శీన ,ఐటీడీపీ జేఎస్ మన్సూర్, జునైద్ మహిళ నాయ కురాళ్లు రవణ మ్మ ,గంగ రత్నమ్మ , ఉమాదేవి, పరిమ ళమ్మ, జనసేన నాయకులు కిన్నెర మహేష్ ,లోకు, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు 10న పరీక్ష

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 10న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఏ మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలోనే ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఐదవ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 2 నుంచి 4:30 వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకుని, నిర్దేశిత పరీక్షా కేంద్రంలోకి 30 నిమిషాలు ముందుగా చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్లు విద్యార్థుల ఫోటో తప్పుగా ప్రింట్ పడితే, ఒరిజినల్ ఫోటో, గుర్తింపు కార్డుతో పాటు పరీక్షకు హాజరుకావాలని తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాలకు
## తిమ్మమ్మ మర్రిమాను వద్ద సర్వం సిద్ధం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:**

శివరాత్రి ఉత్సవాల సందర్భంగా తిమ్మమ్మ మర్రిమాను వద్ద సర్వం సిద్ధం చేసినట్లు ఆల య కమిటీ సభ్యులు తెలిపారు. మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతం కావడంతో శివరాత్రి జాగరణ మహోత్సవ సందర్భంగా అనేక మంది భక్తాదులు తిమ్మమాంబ, బాలవీ రయ్యను శివరాత్రి సందర్భంగా దర్శించు కుంటారని తెలిపారు. ఇక్కడికి వచ్చే భక్తాదు లకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు అంతేకా కుండా ఇతర రాష్ట్రా లైన కర్ణాటక, తమిళనాడు, తెలం గాణల నుంచి అనే కమంది భక్తులు జాగ రణ మహోత్సవ సందర్భంగా ఇక్కడికి విచ్చేస్తారని తెలిపారు.

### శ్రీ తిమ్మమాంబ మహా శివరాత్రి జాగరణ మహోత్సవం



మండల పరిధిలోని గూటిబైలు నందు వెలసిన శ్రీ తిమ్మ మాంబ మహాశివరాత్రి జాగరణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిం చబడుతుం దని ఆల య కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గిన్నిస్ బుక్ లో స్థానం పొం దిన శ్రీ తిమ్మమాంబ బాల వీరయ్య, మహా శివరాత్రి జాగరణ మహోత్సవం కార్యక్ర మాలు 7 వ తేదీ గురువారం రాత్రి 8 గంటలకు రథో త్సవం ప్రారంభం 8వ తేదీ శుక్రవారం మహా శివరాత్రి జాగరణ రాత్రి 9 గంటల నుండి శ్రీ తిమ్మమాంబ సంపూర్ణ జీవిత చరిత్ర బుర్రకథ రమణప్ప నాయుడు మంగదిన్నెపల్లి బృందం వారిచే చరిత్ర కథ కాలక్షేపం కార్యక్రమం ఉంటుందన్నారు. శనివారం మొక్కు బడులు పూజలు రాత్రి 9 గంటల నుండి శ్రీ తిమ్మమాంబ జీవిత చరిత్ర బుర్రకథ చెప్ప బడునని ఈ మూడు రోజులపాటు వచ్చే భక్తులు శ్రీ తిమ్మ మాంబ బాల వీరయ్య కు పూజలు చేస్తూ తిమ్మమాంబ బాల వీరయ్య సతీస హగ మనం గాట్ ను సందర్శిస్తూ ఏడు ఎకరాలలో విస్తీర్ణంగా మహా వృక్షంగా వెలసి ఉన్న మర్రి చెట్టును సందర్శించి అక్కడే ఉన్నటువంటి శ్రీ తిమ్మమాంబ కాపురం చేసిన గంగరాజు కోట నందు స్థాపించిన విగ్రహాలను దర్శించు కొని అక్కడే ఈ విగ్రహా లను 2006 సంవ త్సరంలో ప్రతిష్టించే సమయంలో వెలసిన మర్రిచెట్టు దర్శిం చుకొని. అనంత రం ఓబులేసుని గుట్టలో శ్రీ లక్ష్మీనరసిం హస్వామి గుడి , శ్రీశివ క్షేత్రం, శ్రీ ఆంజన ేయ స్వామి గుడి నీ దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



## గ్రామ సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తలమర్లవాండ్ల పల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయంను కదిరి ఎమ్మెల్యే డాక్టరు పీవీసిద్దారెడ్డి చేతులు మీదుగా ప్రారంబిం చారు. అధికారులు, స్థానిక నాయకులు పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. మొదటగా శిలా ఫలకం విగ్రహాన్ని ఆవిష్కరించారు.రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయంను ప్రారంభించి పూజ కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి , ఎంపీపీ రమణారెడ్డి లకు శాలువాలు కప్పి పూల మాలలు వేసి సన్మానించారు. కాంట్రాక్టర్ మణి, ఇంజనీరింగ్ అసిసెంట్ రజిత రెడ్డిలను ఎమ్మె ల్యే చేతులు మీదుగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమ లుపరిచేందుకు వీలు గా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ లను తీసుకువ చ్చార న్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి గడిచిన కొద్దికాలంలోనే గత 30 సంవత్సరాలలో ఎన్నడూ చేయ నటువంటి అభివృద్ధి చేశారన్నారు. కులం మతం వర్గం పార్టీ అన్న బేధం లేకుండా అర్హత కలిగిన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ ఫలా లను వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే చేరవే యడం జరుగుతు న్నదని, ప్రభుత్వం ప్రజల మధ్య మధ్యవర్తిత్వాన్ని పూర్తిగా పక్కన పెట్టా రన్నారు. మండల కార్యాలయాల ముందు పడిగాపుల పరిస్థితి నుండి నేడు గడప వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకు వచ్చిన ఘనత జగన్మో హన్ రెడ్డి దన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అన్ని రంగా లను సమానంగా అభి వృద్ధి పరుస్తూ పేదవారికి ఆధునిక విద్య, వైద్యం అందుబా టులోకి తీసుకొచ్చారన్నారు. ఎంపిడిఓ రాణెమ్మ, ఎమ్మార్వో రవికుమార్, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, ఎంపీటీసీ జొన్న సుజాతమ్మ, డైరెక్టర్ అదిమూర్తి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగ భూషణ, మాధవ్ రెడ్డి, రాజప్ప, ఉత్తన్న, గోవింద్ రెడ్డి, హరి, మంజునాథ్,వ్నాగ భూషణ, యుగందర్ , కార్యదర్శి రమణప్ప నాయుడు, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.



## ధర్మవరంలో టీడీపీ అభ్యర్థిని నేనే..!

- ఎవరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దు
- గాలి మాటలు అసలే నమ్మొద్దు..
- ధర్మవరం నియోజవర్గ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- రావులచెరువు గ్రామంలో పర్యటన..

ధర్మవరం మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో ధర్మవరంలో టీడీపీ తరపున పోటీచేసేది నేనే.. ఇక్కడ టీడీపీ జెండా ఎగురవేసేది కూడా నేనేనని నియోజకవర్గ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. మధ్యలో ఎవరో మాట్లాడే గాలి మాటలు అసలు పట్టించుకోవద్దని.. ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని సూచించారు. బాబు సూపర్ - 6 కార్యక్రమంలో భాగంగా ధర్మవరం మండలం రావులచెరువు గ్రామంలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ముం దుగా గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. డప్పులు వాయిస్తూ.. బాణా సంచా కాలు స్తూ.. పూల వర్షం కురిపిస్తూ, గజమాలలతో శ్రీరామ్ కు స్వాగతం లభించింది. అనంతరం శ్రీరామ్ ఇంటింటికీ వెళ్తూ సూపర్-6 పథకాల గురించి వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు శ్రీరామ్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ కావాలని.. అలాగే గ్రామానికి డబుల్ రోడ్డు వేయించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు మరికొన్ని సమస్యలు కూడా శ్రీరామ్ దృష్టికి తెచ్చారు. దీనిపై శ్రీరామ్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయ్యాక మొదటగా మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ధర్మవరంలో ఎలాంటి గందర గోళానికి తావు లేదని... కచ్చితంగా ఈ సారి టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, మాజీ కన్వీనర్ గోట్లూర్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భీమనేని విజయ సారథి చౌదరి, ఉపాధ్యక్షులు చిగిచెర్ల రాఘవరెడ్డి, రావులచెరువు చెన్నారెడ్డి, భాస్కర చౌదరి, వరదరాజులు, ధర్మపురి శ్రీనివాసరాజు, జంగం నరసిం హులు, విజయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## సునీల్ అభ్యర్థిత్వం మార్పు కోరుతూ ఆందోళన

### - భావోద్వేగానికి గురై టిడిపి కార్యకర్త పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నం

**మడకశిర మేజర్ న్యూస్ :** మడకశిర టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ ను మార్పు కోరుతూ గుండుమల తిప్పేస్వామి వర్గం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి ఉద్రుతం చేశారు. ఆందోళన జరుగుతుండగా బావోద్వేగానికి గురి అయిన కార్యకర్త బొమ్మయ్య గారి చంద్రా వంటిపై పెట్రోలు పోసుకోని ఆత్మహత్యకు పాల్పడు తుండగా వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల పార్టీ శ్రేణులతో కూడి వంటిపై నీళ్ళు పోయించి సృహాస్తాలతో గుడ్డతో తుడుస్తు శాంతింప చేసారు. ఈ సందర్భంగా కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొని అనంతరం నేతల చొరవతో పరిస్థితి సద్దు మనిగింది. ఇదిలా వుండగా నిన్న మొన్నటి వరకు అభ్యర్థి మార్చకపోతే మేము మారతాం లేదా మేము రాజీనామా చేస్తాం అంటూ పేర్కొంటూ వచ్చినవారు నేడు ఏకంగా ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన తో ఒక్కసారిగా ఉద్రిక్తత చోటు చేసు ఉంది. అనంతరం విశేష సంఖ్యలో పార్టీ కుటుంబ సభ్యులతో పార్టీ శ్రేణులు పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు .సునీల్ కుమార్ వద్దు నారా చంద్రబాబు, నారా లోకేష్ ముద్దు అంటూ ప్లా కార్డులను చేతబూని నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలిలో చంద్రబాబు ముద్దు మడకశిర అభ్యర్థి వద్దు అంటూ నినాదాలతో నినదిస్తు మిన్నంటించారు. అధిష్టానం ఈ విషయంలో పునరాలో చించాలని పలువురు కార్యకర్తలు డిమాండ్ చేశారు. అయితే పార్టీలో ముసలం నెలకొని గిలిచే స్థానాన్ని చేజేతుల కోల్పోవలసిన పరిస్థితి నెలకొన్న విషయాన్ని అధినేత గుర్తించాలని పేర్కొన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని పేర్కొంటు వచ్చిన అధినేత సర్వే పేరున అనువుకాని వ్యక్తిని తెచ్చిపెట్టి అతని విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ పనిచేయా లని ఆదేశిస్తే కాక వికలమైన మనస్సుతో నచ్చని అభ్యర్థి గెలుపు కోసం అధికార పార్టీపై పోరాటం చేయడానికి ముందుకు వస్తారని ప్రశ్నిస్తుడు ఎవరు రారన్న విషయాన్ని అధినేత విశ్మరించారని తెలిపా రు.ప్రతి చోట పనిచేసే కార్యకర్తకు సర్వే ముసుగు తొడిగి చేతులకు సంకెళ్లు వేస్తూ ఉంటే ఏ కార్యకర్త ,నేత భవిష్యత్తులో పోరాటాలకు స్వస్తి చెప్పి ఎన్నికలవేళ పార్టీ ముసుగులో ప్రచారానికి వస్తారే తప్ప అధికార పార్టీ ఏదైనా కానీ నిలదీయడానికి వెనుకంజ వేసే పరిస్థితులు నెలకొంటాయని ఆరోపించారు.



# గుక్కెడు నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**-రెండు గంటలపాటు రోడ్డుపై బైఠాయించి నిరసన**
**-ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తారు**
**నీటి సమస్య పరిష్కరించడం తెలియదా?**
**-నెల రోజులైనా తాగునీరు లేదు**
**-ఎలా బతకాలి మహిళల ఆగ్రహం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** గుక్కెడు తాగునీటి కోసం రోడ్డెక్కి నిరసన తెలిపాల్సిన దుస్థితి ధర్మవరంలోని శివారు కాలనీ వాసులకు ఎదురవుతోంది. మంగళవారం 27వ వార్డు కు చెందిన పలువురు మహిళలు ధర్మవరం నుంచి బెంగళూరు వెళ్లే రోడ్డును దిగ్బంధం చేశారు. ఖాళీ బిందెలను రోడ్డుకు అడ్డంగా పెట్టి నిరసన వ్యక్తం చేశారు. దాదాపు ఒకటిన్నర గంట పాటు మహిళలంతా కలిసి నిరసన వ్యక్తం చేయడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారుల నిర్లక్ష్యంపై శాపనార్థాలు పెట్టారు. తాగునీటి కోసం నెల రోజులుగా తీవ్ర ఇక్కట్లు పడుతున్న ఏ ఒక్క ప్రజాప్రతినిధి కానీ అధికారులు గానీ మా గోడు ఆలకించలేదు. ఇంటి పన్ను చెత్త పన్ను కులాయి పన్నులు మాత్రం కట్టించుకోవడంలో ముందుండే పాలకవర్గం మా సమస్యలు మాత్రం ఎందుకు పట్టవు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పాలకుల తీరుతో విసిగిపోయి చివరికి రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడిందన్నారు. మా కాలనీలు శివారు ప్రాంతాలలో ఉన్నాయని అధికారులు చిన్నచూపు చూస్తున్నట్లు ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో నీటి సమస్య తీర్చకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ప్రజా సంఘాలతో కలిసి ముట్టడిస్తామని మహిళలు హెచ్చరించారు. రోజుల తరబడి నీటి సమస్య తీర్చలేని పాలకులు వైఖరిని పలువురు నిరసిస్తున్నారు.

# ఆశా వర్కర్లకి భోజనం ప్యాకెట్లు పంపిణీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్స్ పోలియో కార్యక్రమం ఈ నెల 3వ తేది నుండి 5వ తేదీ వరకు ఐదు సంవత్సరాల లోపు ఉన్నవారికి పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం విజయవంతంగా జరుగు తున్నది. ఇందులో భాగంగా చివరి రోజు మూడవ రోజున పల్స్ పోలియో చుక్కలను ఇంటింటా ఆశా వర్కర్లు అంగన్వాడీలు తిరుగుతూ చిన్నారులకు చుక్కలను వేస్తున్నారు. వీరికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు 300 మందికి భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్లను సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి, ఉపాధ్యక్షులు జింక చిన్నప్ప అందజేశారు. అనంతరం అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి మాట్లాడుతూ పోలియో రహిత సమాజము ఏర్పాటు చేసేందుకు వైద్య విభాగం చేస్తున్న సేవలు అనన్యమైన వని తెలిపారు. ఇందులో ఆశా కార్యకర్తలు, ఏఎన్ ఎంలు, అంగన్వాడీలు సేవాభావంతో విధుల రూపంలో చేయడం మరపురానిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మంజునాథ్, డైరెక్టర్లు చంద్రశేఖర్, సభ్యులు అన్నా లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ధర్మవరం రైల్వే స్టేషన్ లో మంగళవారం ఇరుపక్కల గల రైలు పట్టాలను దాటుతుండగా 35 సంవత్సరాలు వయసు గల గుర్తుతెలియని మగ వ్యక్తి రైలు కిందపడి మృతి చెందాడని జి ఆర్పి -ఎస్ ఐ గోపి కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకుండా ప్లాట్ఫారం లో ఉన్న ప్రయాణికులకు నమస్కారం పెడుతూ నవ్వుతూ ఉండేవాడని, భిక్షాటన చేసి బ్రతుకుతుండేవాడని తెలిపారు. ఈ వ్యక్తి ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదని, అనుకోకుండా మంగళవారం రైలు పట్టాల దగ్గర ఉండడంతో, ఓ రైలు రావడంతో పట్టాలు అటువైపు లేదా ఇటువైపు పోవాలో అర్థం కాని స్థితిలో రైలు కింద పడి మృతి చెందడం జరిగిందని తెలిపారు. కొన ఊపిరితో ఉన్న ఆ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించగా అప్పటికే వ్యక్తి మృతి చెందాడని తెలిపారు. తదుపరి జిఆర్పి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఇంటింటికి సంక్షేమమే జగనన్న ధ్యేయం-మంత్రి ఉషశ్రీ

**-మంత్రి ఉషశ్రీకి అడుగడుగున జన నీరాజనం**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతి పరిధిలోని జిఐసి కాలనీ కుమ్మరిదొడ్డి 15వ వార్డుల నందు మంగళవారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమంను రాష్ట్ర మంత్రి ఉషశ్రీ చరణ్ చేపట్టారు. 15వ వార్డు కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా మంత్రి ఉషశ్రీ చరణ్ కి పెద్ద సంఖ్యలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గతంలో ఎప్పుడు లేని విధంగా వార్డు నందు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. ప్రజల ఇంటి దగ్గరికి వెళ్లి ప్రజలతో మమేకమై జగన్ అన్న ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ ఈ పథకాలు ఇలాగే కొనసాగాలి అంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్ అన్నను గెలిపించుకోవాలని, గతంలో ప్రభుత్వ పథకాల కొనసాగాలంటే మరల జగన్ ముఖ్యమంత్రి చేయాలని ఆమె ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరిని ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి స్వయానా ఆమె అడిగి తెలుసుకుంటున్నారు. ప్రతి ఒక్కరు మాకు సంక్షేమ పథకాలు అందాయని మంత్రికి 2019లో కూడా జగన్మోహన్ రెడ్డికి వేటేసి గెలిపిస్తామని మహిళలు మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫరూక్, ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, పారుక్, వైస్ చైర్మన్ సునిల్, కౌన్సిలర్ పుష్పం సుధాకర్ రెడ్డి, జడ్పీటీసీ శ్రీరాములు, జయశంకర్ రెడ్డి సుగుణాకర్ రెడ్డి, కాలేశ్వర్ కృష్ణారెడ్డి, శ్యాము, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి, కొండపల్లి గోపాల్ రెడ్డి, తిరుపాల్ నాయక్, సద్దాం తయుబ్, బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంఖారావ సభను విజయవంతం చేయండి

**-పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు యువనేత శంఖారావం సభను 7వ తేదిన విజయవంతం చేయాలని సవితమ్మ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిన్నటి రోజున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రా కదలిరా చివరి బహిరంగ సభను విజయవంతం చేసినందుకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా యువనేత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారాలోకేశ్ ఈ నెల 7వ తేదీన గురువారం సాయంత్రం 3గంటలకు శంఖారావం సభకు పెనుకొండకు విచ్చేయుచున్నారు. కావున శంఖారావం సభను కూడా విజయవంతం చేద్దామని తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను సవితమ్మ కోరారు. సర్పంచ్ శ్రీనివాసులు, సూర్యనారాయణ, పాలడుగు చంద్ర, మాజీ మండల కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, ఆంజనేయులు, బాబుల్ రెడ్డి, ఆడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, వాసుదేవ రెడ్డి, సోము, త్రివేంద్ర తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివిధ జబ్బులతో బాధపడే వారికి అరుదైన చికిత్సలు

**- ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీ సత్యసాయి జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని పలు అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య చికిత్సలను అందిస్తామని శ్రీ సత్య సాయి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా కేశవ నగర్లోని గుద్దిటి సోమదాస్ నిలయంలో (వైట్ హౌస్) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలా ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలోని ఎనిమిదవ వార్డులో 200మంది వృద్ధులు పెన్షన్ పొందుతున్నారని, వారిలో మొదటి గ్రూపులో గల 25మందిని అనగా బీపీ షుగర్ థైరాయిడ్ సమస్యలతో బాధపడువారు లేదా బిపి షుగర్, హిమోగ్లోబిన్ లోపంతో బాధ పడేవారు గ్రూపుగా చేసి 15వ తేదీ లోపు వారి కోసం ఒకరోజు రక్త పరీక్షల క్యాంపును నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ క్యాంపును నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్యాంపులో 25 మందికి మోకాలు పట్టలు, హిమోగ్లోబిన్ తినకముందు తిన్న తర్వాత రక్త పరీక్షలు చేయుట, కిడ్నీ సమస్యలు తెలుసుకోవడానికి సీరం క్రియాటినైన్, పెయిన్ కిల్లర్ క్రీము, అరటిపండు, మజ్జిగ గుగ్గులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుద్దుటి సోమదాసు, డాక్టర్ సత్య నిర్ధారన్ పాల్గొన్నారు.

# సొంత పార్టీ వారికే మళ్లీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

**- పెనుగొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని సవితమైన నిర్వహించారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ మంత్రి ఉషశ్రీచరణ్ సొంత పార్టీ వారికే పార్టీలో చేర్చుకొని, వారి పార్టీ వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. తమ పార్టీ వారెవరు వైసీపీకి పోరని, అనవసరంగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. పరిగి మండలంలో టిడిపి పార్టీ నుండి 500 కుటుంబాలు వైసీపీలోకి వచ్చారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక్కో వాలంటరీ ఐదు మందిని చేర్పించాలని వాలంటీర్లకు మంత్రి జారీ చేశారని అన్నారు. అలాంటి వారికి ఇంటి పట్టా ఉచితంగా మంజూరు చేస్తారని ఆమె పేర్కొన్నారు. విధులను పరిస్థితుల్లో పరిగి మండలంతో దిక్కు తోచని పరిస్థితులలో ఆ వాలంటీరు అక్కడి నాయకులు కలిసి టిడిపి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. కర్ణాటకకు చెందిన వారిని పార్టీలోకి ఆహ్వానించుకుంటూ టిడిపి వారు చేరారని ప్రచారాలు చెప్పడం దుర్మార్గమైన చర్య అని సవితమ్మ పేర్కొన్నారు.

# డీజల్ ఆదాచేసిన డ్రైవర్లకు అభినందన - డిపో మేనేజర్ సత్యనారాయణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ధర్మవరం ఆర్టీసీ డిపో జిల్లాలో మంచి గుర్తింపును పొందింది. ఈ సందర్భంగా ప్రతి నెల అత్యధిక డీజిల్ ఆదా చేసిన వారిని డిపో మేనేజర్ సత్యనారాయణ అభినందిస్తూ ప్రోత్సహిస్తూ ఉన్నారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి నెలలో అత్యధిక డీజిల్ ఆదాచేసిన డ్రైవర్లు వి. ఆంజనేయులు, ఎం. నారాయణ, వైవి. రాముడు లను డిపో మేనేజర్ సత్యనారాయణ తో పాటు ఇతర అధికారులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి డ్రైవర్లను మిగిలిన డ్రైవర్లు స్ఫూర్తిగా తీసుకొని డిపో ఆదాయానికి సహకరించాల్సిన అవసరము, బాధ్యత ఎంతో ఉందని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రయాణికులకు సురక్షిత ప్రయాణంతో పాటు, గౌరవ మర్యాదలతో పలకరించడం ఆర్టీసీ ఉద్యోగుల యొక్క మొదటి ప్రధాన కర్తవ్యం అని వారు తెలియజేశారు. ఇందులో వి.ఆంజనేయులు డ్రైవర్- 134.79 డీజిల్ లీటర్లు ఆదా చేశారని, ఎం. నారాయణ-115 లీటర్లు, వైవి.రాముడు 83 లీటర్లు ఆదా చేయడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ధర్మవరం డిపోకు చెందిన పలువురు డ్రైవర్లు ఇప్పటికే మంచి గుర్తింపు పొందడం జరిగిందని తెలిపారు. డిపోలో పనిచేసే డ్రైవర్లు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని కే ఎం పి ఎల్ తీసుకొని రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## త్రిమ్మర్ శివయ్య సేవలు అందరికీ ఆదర్శం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డిపో నందు త్రిమ్మర్ గా విశిష్టమైన సేవలందించి వయో రీత్యా పదవీ విరమణ చేసిన సి.శివయ్య సేవలు అందరికి ఆద ర్శమని కదిరి డిపో ఎన్.ఎం.యు.ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి మోహన్ తెలిపారు. మంగళ వారం యూ నియన్ ఆఫీసులో ఘనంగా పదవీ విర మణ సన్మానం నిర్వ హించారు. ఈ సందర్భ ముగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ బస్సు లలోని ప్రయాణికులు సుఖవంతమైన ప్రయాణమునకు త్రిమ్మర్ చేసే విలువైన పనులే కారణమని, ఎప్పటికప్పుడు చిరి గిన సీట్లను సరిచేయ దము,శు భ్రముగా,అందముగా వుంచడ ములో త్రిమ్మర్ గా శివ య్య కీలక పాత్ర వహిం చాడని కొనియాడారు. తాను 35 ఏళ్ళ సుదీర్ఘమైన సర్వీసును చేసినానని కదిరి, పుట్టపర్తి డిపో లలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నానని, తనకు సన్మానం చేసిన నాయకులకు ధన్య వాదములు తెలిపారు. ఈ సందర్భముగా శివయ్య ను మెమోంటో, పూలహారం, శాలువాతో ఘనంగా ఉద్యోగులు సన్మానించారు. ఈ కార్యక్రమములో ఎపి ఎన్.జి.వో నాయకులు వేణుగోపాల్ రెడ్డి, బాష, ఎన్. ఎం. యు.ఎ నాయకులు ఎన్.వి.రమణ, రామక్రిష్ణ, బైరిశెట్టి, అశ్వర్థమయ్య గంగన్న, మల్లికార్జున, రామ్మో హన్, సోమశేఖర్, ఓబులేసు, లక్ష్మీదే వమ్మ, సునందమ్మ, తి రుపతమ్మ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన సదస్సు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఓబుల దేవర చెరువు బ్రాంచ్ వారి ఆధ్వ ర్యంలో మంగళ వారం గౌనిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంవి రూరల్ ఆర్ట్అర్గనైజేషన్ కళాజాతర వారు బ్యాంకు పథకాలపై బ్యాంకు స్కీమ్స్ పై ముఖ్యంగా సామజిక భద్రత పథకాలు ప్రధాన మంత్రి సురక్షిత భీమా యోజన ప్రధానమంత్రి జీవ నజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, జీరా అకౌంట్ నగదు రాహిత లావాదేవిలపై సైబర్ మాసంపై పట్ల జాగ్రత్త వహించాలని అనేక వంటి అంశాలన్ని ప్రజలకు అర్థమయ్యే రూపకంగా మాటలు ద్వారా పాటల ద్వారా మ్యాజిక్ షో ద్వారా తెలియజేశారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఫేక్ ఫోన్ కాల్తో వివరాలు అడిగితే చెప్పరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రవికాంత్, ఫీల్డ్ ఆఫీసర్ పార్థసార థి, బిజినెస్ సీఎస్పీ పాయింట్ గౌన్ పల్లి నరేంద్ర, బ్యాంక్ సిబ్బంది కళా జాతర బృందం సభ్యులు చిరంజీవి సింగర్ విజయ్, వినోద్ దప్పు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆర్థిక సాయం..



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బూడిద గడ్డ వీధిలో నివాసం ఉంటున్న రైతు వెంకటరమణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరి గింది. మంగళవారం జీవనోపాధిగా తనకల్లు నుండి కోక్కంటి క్రాస్ దగ్గర ఉన్న పాపా గ్ని నదిలో నుండి ఎద్దుల బండి పై ఇసుక తోలుతూ జీవనోపా ధిని కొనసాగిస్తూ జీవిస్తున్న కుటుంబ పెద్దలుని కూలిపోవడం చాలా బాధాకరం వారికి భారతీయ జనతా పార్టీ నాయ కులు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి ఆర్థిక సాయం రూ. 10 వెలు అందిస్తూ వారి పిల్లల చదువులకు సహాయం చేస్తామని మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో బిజెపి మండ ల అధ్యక్షుడు రాజన్న, మైనార్టీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షు బావ ఫక్రుద్దీన్, గిజన మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మినారా యణ, మిత్రుడు జానకిరామ్, మాజీ ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వేమనా రాయణ జానకిరామ్, మల్లికార్జున, రమేష్ లు పాల్గొన్నారు.

## అగ్నికి వరిగడ్డి వామి ఆహుతి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లిలో వరిగడ్డి వామి అగ్నికి ఆహుతి ఆయన ఘటన చోటు చేసుకుంది. మంగళవారం రైతు రామచంద్ర కు చెందిన వరిగడ్డి వామి అగ్నికి ఆహుతి అవుతుండగా స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయగా అప్పటికే దాదాపు 75 శాతం వరిగడ్డి కాలి బూడిద అయ్యింది. రైతు రామచంద్ర మాట్లాడుతూ, అసలే వేసవి కాలం కావడంతో పశుగ్రాసం దొరకడం గగనమేనంటూ ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజుల క్రితం 3000 రూపాయలు చొప్పున ఐదు ఎడ్లబండ్లతో వరిగడ్డి కొనుగోలు చేసి ఇక్కడ వామి వేయడం జరిగిం దని అంతలోపే ఇలా జరగడం దురదృష్టమని దాదాపు 20 వేల రూపా యలు నష్టం వాటిలిం దన్నారు. ప్రభుత్వం ఆదుకొని తమకు సహాయ సహకారాలు అందించాలని రైతు రామచంద్ర కోరారు.



## నేను అందరి వాడను..

### - ఎవరి చెప్పు చేతుల్లోనూ లేని ఎదురులేని మనిషిని

### - చంద్రబాబుకు ధైర్యం ఉంటే పేదకూలీకి టికెట్ కేటాయించాలి అంటూ సవాల్

### - నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప



**మడకశిర మేజర్ న్యూస్ :** నేను కొందరి వాడను కాను, అందరివాడను ఏ ఒక్కరి చెప్పు చేతుల్లో పనిచేసే వ్యక్తిని కాదు ఎదురులేని వ్యక్తిని నేను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించిన అడుగుజాడల్లో నడిచే శక్తిని అంటూ మడకశిర నియోజక వర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప పేర్కొన్నారు. మంగళవారం మడకశిర రోడ్లు భవనాల శాఖ విశ్రాంతి భవనంలో ఈర లక్కప్ప పత్రికా సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఐదు మంది చెప్పు చేతుల్లో ఉన్నానని ప్రచారం చేయడాన్ని తప్పు పట్టారు.అందరిని కలుపుకొని మడకశిరలో వైకాపా జెండా ఎగుర వేయడానికి కృషి చేస్తానే తప్ప ఏ ఒక్కరి నీడన నేను ఉండాలని, భావించను, కేవలం తాను నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తాను ప్రజలు కూడా ఎలాంటి సమస్యలు ఉన్న తన వద్దకు తెస్తే పరిష్కారానికి చొరవ చూపుతానని ఆయన పేర్కొన్నారు. ఉపాధి కూలీ అయిన నన్ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తించి నాకు మడకశిర నియోజ కవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారని ఆ బాధ్యతను నెరవేర్చడంలో అందర్నీ కలుపుకోవడంలో తాను ముందుం డి నడుస్తానని ఆయన పేర్కొన్నారు సమన్వయకర్తగా నన్ను ప్రకటించిన వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ తిప్పే స్వామిని కూడా కలిసానని నాకు సహకారం అందించాలని కోరగా అతను ఇంకా సమయం ఉంది అని పేర్కొనడం జరిగిందని. త్వరలోనే మరో మారు కలుస్తానని కూడా ఆయన చెప్పుకొచ్చారు. సోమవారం పెనుగొండలో టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి బాబు కియో ఫ్యాక్టరీ వద్ద జరిగిన సభలో తను విద్యావంతులకు,ధనవంతులకు టికెట్లు ఇచ్చానని చెప్పడం కాదు నాలాంటి పేద కూలీకి ఉపాధి కూలీకి టికెట్ ఇవ్వగలవా అంటూ సవాల్ కూడా విసిరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు పోకల అశోక్ కుమార్, ప్రసాద్ రెడ్డి మాజీ మంత్రి నర్సేగౌడ్, ఒక్కలిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ నళినిరంగే గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు రవి శేఖర్ రెడ్డి, రంగే గౌడు, సర్పంచ్ వాగేష్, మాజీ జెడ్పిటిసి శివకుమార్ జడ్పిటిసిలుఅనంతరాజు, నరసింహమూర్తి కన్వీనర్ పుట్ట కామప్ప తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్పథకం తో రైతులకు లబ్ధి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతులను దృష్టిలో ఉంచుకొని పీఎం కిసాన్ పథకాన్ని ప్రవేశపెట్టడంతో రైతు లకు ఎంతో లబ్ధి చేకూరిందని బిజెపి మండల అధ్యక్షులు రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల కు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని, కాబట్టి ప్రజలు క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా తమ ప్రభుత్వం జల జీవన్ మిషన్ ద్వారా అంద రికీ తాగునీరు అంది స్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్ర దేశ్ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిం చిందని అయితే అదే స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అందిం చడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తాము చేసినట్లు ప్రచారం చేయడం ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో బిజెపి పార్టీకి ఓట్లు వేసి మరోసారి భార తీయ జనతా పార్టీని అధికారంలోకి రావ డానికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అశ్వర్థప్ప, కిసాన్ మోర్చా నాయకులు, కిష్టప్ప, రమణయ్యతో పాటు పలువురు ఉన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట



**కదిరి, మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు పురందేశ్వరి,శ్రీ సత్య సాయిజిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి ఆదేశాల మేరకు మైనార్టీ మోర్చా షేక్. మైనుద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం కదిరి పట్టణంలోని నిజాం వలి సర్కిల్ లోని మైనుద్దీన్ నివాసం నందు మైనార్టీ మోర్చా ఇన్చార్జులుగా నియమితులైన శ్రీ సత్యసాయిజిల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ యస్. దస్తగిరి భాష ను, బిజెపి కదిరి మైనార్టీ మోర్చా అ సెంబ్లీ కన్వీనర్ గా ఇంతియాజ్ అహ్మద్ ను, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగిరి నియోజకవర్గ ఎన్నిక ల ఇంచార్జ్ గా షేక్.బా బ్జాన్ ను,రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తలుపుల గంగాధర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మైనుద్దీన్,ఎన్ పి కుంట మండల అధ్యక్షులు చాంద్ భాష,సమీవల్ల, ఎస్టి మోర్చా వెంకటేష్ నాయక్, తదితరులు కలిసి ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన తలుపుల గంగాధర్ తో పాటు రాష్ట్ర కార్యదర్శి మైనుద్దీన్,బిజెపి కదిరి మైనార్టీ మోర్చా ఎన్నికల ఇన్చార్జ్ ఇంతియాజ్ అహ్మద్ పాల్గొన్నారు. నాయ కులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ ఆర్సిపి వ్యవహరిస్తు న్నటువంటి తీరుపై అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, అరాచకాలు, రౌడీ రాజ్యాన్ని,వచ్చే 2024 ఎన్నికలలో ముస్లిం మైనార్టీ ఓట్లతో వైసీపీ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెబుతామ న్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ 13 శాతం ఉన్న మైనార్టీ ముస్లింలలో చైతన్యం తీసుకువస్తామని, నరేంద్ర మోడీ మైనార్టీ ముస్లింలకు ప్రవేశపెడుతున్నటువంటి పథకా లపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో ఒకసారి, కేంద్రంలో మరొకసారి ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ ప్రభుత్వం తీసుకురావడానికి పూర్తి స్థాయిలో సహా య సహకారాలు అందిస్తూ శాయశక్తుల కృషి చేస్తామని తెలి యజేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి మైనుద్దీన్, చాంద్ భాషా, యస్. దస్తగిరి భాష, ఇంతియాజ్ అహ్మద్, షేక్.బాబ్జాన్, పాల్గొన్నారు.

## పీహెచ్సీని తనిఖీ చేసిన జిల్లా అధికారి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా టీబీ, లెప్రిసి అధికారి తిప్పయ్య మంగ ళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బం ది హాజరు పుస్తకాన్ని తనిఖీ చేశారు.పల్స్ పోలియో పై సిబ్బంది తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు పి.ఎచ్.సీలని తనిఖీ చేశారు. పలు రికార్డు లు పరిశీలించి ప్రజలకి అందుబాటులో ఉండా లని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కల్పనారెడ్డి, అలేఖ్య , సి.ఎచ్.వో రామచం ద్రా రెడ్డి, సూపర్ వైజర్ సుధాకర్, భారతి, శంకర్, చిన్నయ్య, సూర్య నారాయణ రెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి అండగా ఉంటా..

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన వెంకటరమణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విష యం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, వాల్మీకి విద్యాసంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డి మంగళవారం మృతిని కుటుంబాన్ని పరామ ర్శించారు. ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేసి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కుటుంబానికి అండగా ఉండడంతోపాటు పిల్లలకు విద్యా సదుపాయం కల్పిస్తాన న్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి , తోట సరోజమ్మ, పీజీ మల్లి కార్జున, అరటికాయల రవి, వాల్మీకి అశోక్, దే గానివారిపల్లి శంకర, ఎస్సీ సెల్ చిన్నప్ప, మైనార్టీ నాయకులు, మహబూబ్ బాషా, దస్తగిరి, జియా వుల్లా, పక్కీర్ సాబ్ తదిత రులు పాల్గొన్నారు.





# ఘనంగా సొప్పలమ్మ జాతర

## - పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి దంపతులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని నల్ల సింగయ్యగారిపల్లో మంగళవారం గ్రామ దేవత సొప్పలమ్మ జాతరను గ్రామస్తులు అత్యంత వైభవం గా నిర్వహించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి స్వగ్రామం కావడంతో జాతరలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, అపర్ణ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొ న్నారు. అమ్మవారి సేవలో ఎమ్మెల్యే దంపతులు, పెద్ద ఎత్తున భక్తుల పాల్గొని అమ్మవారి కి పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం అమ్మవా రికి పూజలు నిర్వ హించడం గ్రామస్తులు ఆనవాయితి. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి దంపతులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గ్రామంలోని ప్రజలు సుఖసంతో షాలు పాడిపంటలు తో గడపాలని గ్రామ దేవత సొప్పలమ్మ కు జాతర నిర్వహిం చడం జరుగుతోందని తెలిపారు. కార్యక్ర మంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన

# అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరిని తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు మంగళవారం ఉదయం ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. తెలుగుదేశం పార్టీ తనను అభ్యర్థిగా నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రకటించారని తెలియజేశారు. తాను మీ కుమారుడి లాంటి వాడినని ఆయనకు తెలియజేశారు. వచ్చే ఎన్నికలలో తమ మద్దతును అందించాలని అభ్యర్థిం చారు. దీంతో కళ్యాణ దుర్గం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున విశేషం సంతరించుకుంది.



# కసాపురం శ్రీ ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

## రూ.48,00,793ల నగదు ఆదాయం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో మంగళవారం శ్రీ స్వామి వారి హుండీలు తెరచి లెక్కింపు చేయగా రూ.48,00,793లు, అన్నప్రసాదం వితరణ హుండీ ద్వారా రూ.75,189/-లు నగదు, బంగారు-006గ్రాములు, 500గ్రాములు, వెండి-220 గ్రాములు, అమెరికన్ డాలర్స్ - 34, చైనా యువాన్-05 వచ్చినది (ఈ మొత్తము తేది 27.12.2023 నుండి తేది 04.03.2024 వరకు అనగా 69 రోజులకు). ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో కమీషనర్, దేవదాయశాఖ, విజయవాడ వారు జారీచేసిన సర్కులర్ ఉత్తర్వుల అనుసరించి ఆలయ కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి, సభ్యులు జిల్లా దేవదాయ ధర్మాదాయశాఖ కార్యాలయ ప్రతినిధి ఇన్స్పెక్టర్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, మండీ బజార్, గుంతకల్లు బ్రాంచ్ సిబ్బంది, కసాపురము పోలీస్ వారు, ఆర్.టి.సి. సేవాసమితి, గుంతకల్లు, శ్రీ వీరభద్ర సేవాసమితి సభ్యులు, బళ్ళారి వారు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

## - ఎన్నికలలో పోలీసుల విధులపై ప్రత్యేక శిక్షణ

## - జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి దిశానిర్దేశం..



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఎన్నికల విధివిధానాల, విధులు పట్ల పోలీస్ సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని జిల్లా ఎస్పీ ఎస్పీ మాధవ్ రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎలక్షన్ సెల్ పోలీస్ సిబ్బందికి త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోలీసులు పాటిం చాల్సిన విధి విధానాలు, చేపట్టాల్సిన విధులపై ప్రత్యేక శిక్షణ కార్యక్ర మం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండీ ముగిసే వరకు గల పోలీసుల పాత్ర- విధులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికలలో అక్రమాలకు అడ్డుకట్ట, శాంతిభద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణలో భాగంగా ఎన్నికలకు సం బంధించిన పలు విషయాలపై క్షుణ్ణంగా అవగాహన చేశారు. ఎన్నికల సమయంలో బాగా పనిచేసి ప్రాధాన్యమైన సమాచా రాన్ని పక్కాగా అందించే విధంగా విధులు నిర్వ హించాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సిఐ బాలసుబ్ర హ్మణ్యం రెడ్డి, దిశా విక్రమ్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తిపై దాడి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నగర శివారులోని రాప్తాడు సమీపంలో జాతీయ రహదారిపై నగరంలోని లక్ష్మీ నగర్ కు చెందిన మంజునాథ్ అనే ట్రాక్టర్ డ్రైవర్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. రామగిరి మండలంలోని అచ్చంపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు కట్టెలతో దాడి చేసినట్లు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గణనీయంగా పెరిగిన

# లేపాక్షి ఆలయ హుండీ ఆదాయం

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం నాడు ఉదయం లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేయడం జరిగింది.అయితే హుండీ లెక్కింపు చేయగా మొత్తం ఆదాయం రూ.5,68,870/-(ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెభై రూపాయలు) గా నిర్ధారణ జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి ఉండి ఆదాయం గణనీయంగా పెరగడం గమనార్హం. ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, ఆలయ ఈ.ఓ.నరసింహమూర్తి, హుండీ పర్యవేక్షణ అధికారి కే నాగేంద్రుడు, పురావస్తు శాఖ రాము, ఆలయ అర్చకులు శ్రీనివాస్ కుమార్, నాయకులు బోర్లా అంజన్ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, గైడ్లు విరూపన్న, రఘు స్వామి, దేవాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం

## బోధన సామర్థ్యాన్ని

# మెరుగుపరచుకోవాలి

## - ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఏసిఆర్ దివాకర్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: బోధన రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు బోధన సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ ఏసిఆర్ దివాకర్ రెడ్డి సూచించారు. వృక్ష శాస్త్ర జీవశాస్త్ర అధ్యాపకులకు వారం రోజులుగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నూతన విద్యా విధానం 2020 ప్రకారం ఉన్నత విద్యలో అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. ఇందులో భాగంగా మన రాష్ట్రంలో కళాశాల విద్యాశాఖ ఈ ఏడాది నుంచి సింగిల్ మేజర్ సబ్జెక్టులను ప్రవేశపెట్టి అధ్యాపకులకు ప్రత్యేక చొరవతో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా సైన్స్ అధ్యాపకులకు శిక్షణ మొదటగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. కర్నూలు అనంతపూర్ పుట్టపర్తి జిల్లాలకు చెందిన 26 మంది అధ్యాపకులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అధ్యాపకులకు ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు. శిక్షణలో భాగంగా అధ్యాపకులు శ్రీదేవి, నారాయణ, పల్లవి బోధనలో నూతన పద్ధతు ల గురించి తెలియజే శారు. కార్యక్రమంలో శిక్షణ కోఆర్డినేటర్ లక్ష్మీ కాంత్ ఇతర అధ్యాప కులు పాల్గొన్నారు.



# ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం

## – జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టిసి వరుణ్ అన్నారు. మంగళవారం ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య ఆధ్వర్యంలో ఎస్సీలకు సీఎం జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం చేసిన ద్రోహాన్ని ఎలుగెత్తి చాటేందుకు నిర్వహిస్తున్న బస్సు యాత్రను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఊపి టి.సి.వరుణ్ ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వరుణ్ మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీల అభ్యున్నతి కోసం గత ప్రభుత్వాలు అమలు చేస్తున్న 27 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీల అభివృద్ధి నిరోధక ముఖ్య మంత్రిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి చరిత్ర హీనుడిగా నిలిచిపోతారన్నారు. జనసేన టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసిన పథకాలను . ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య అధ్యక్షులు మద్దెల చెరువు మల్లి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీలను అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పర్యటించి ఎస్సీలకు జగన్మోహన్ రెడ్డి చేసిన మోసాన్ని వివరించి ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. ఎస్సీల అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్న జనసేన పార్టీకి, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్న టీసి వరుణ్‌కు తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళి, జనసేన నాయకులు దంపేట్ల శివ, జిల్లా అధ్యక్షులు మన్నల పెద్దిరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లూరు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ముత్యాలు రాచేపల్లి శ్రీనివాసులు,రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనాథ్, జేఏసీ నాయకులు సాకే హరి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గద్దం ముత్యాలు, జనసేన కార్యదర్శులు కిరణ్ కుమార్, నగర కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయులపై కేసు నమోదు చేయాలి..

## – మంగల్కర్ విద్యాసంస్థల గుర్తింపు రాద్దు చేయాలి.. –విద్యార్థిసంఘాల డిమాండ్



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** విద్యార్థులను లైంగికంగా వేదిస్తున్న మంగల్కర్ విద్యాసంస్థల అధ్యాపకులను అరెస్ట్ చేసి వారిపై పోక్స్ చట్టం క్రింద కేసు నమోదు చేయాలనీ ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర డిమాండ్ చేశారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి వద్ద ఉన్న మంగళకర్రీ విద్యాసంస్థలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు తోపాటు మరో ఇద్దరు టీచర్స్ తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు మాయ మాటలు చెప్పి లైంగికంగా వేధిస్తూ న్నారని తెలిపారు. అలాగే తమ కామ వాంఛను తీర్చాలని విద్యార్థులను బెదిరించడంతో పాటు ఈ విషయం బయటకి ఎవరికైనా చెప్తే మీ న్యూడ్ వీడియోలు సోషల్ మీడియాలో పెడతామని అంటున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని తెలిపారు. విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలని లక్ష్యంతో పెట్టిన సంస్థలలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చిన ఉపాధ్యాయులపై కేసు నమోదు చేసి అందుకు సహకరించిన ప్రిన్సిపల్ పై కూడా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీతో పాటు విద్యాశాఖ అధికారులు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి విద్యార్థులకు జరిగిన అన్యాయంపై సమగ్ర విచారణ చేపట్టి కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించి మంగళకర విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చైతన్య హరి పాల్గొన్నారు

# పెయింటర్ షెక్షావలికి పెండ్యాల శ్రీలత పరామర్శ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పెయింటర్ షెక్షా వలి విధ్యుతాఘాతానికి గురికావాల్సి వచ్చిందని జనసేన పార్టీ రాయలసీమ మహిళా విభాగం కో – ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆరోపిం చారు.



విధ్యుతాఘాతానికి గురైన షెక్షా వలినీ మంగళవారం పెండ్యాల శ్రీలత ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి చంద్రబాబు నాయుడు కొట్టలలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. తనవంతు సాయంగా రూ. 5 వేలు ఆర్థికసాయం అందించి ధైర్యం గా ఉండాలని బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ ప్రజాశక్తి నగర్, బీజేపీ కొట్టాలలో విద్యుత్ సమస్య ఉందని కాలనీవాసులు విద్యుత్ శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని మండిపడ్డారు. కాలనీలోని ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎర్తింగ్ పైపు తొలగించడంతో కాలనీలోని ఇళ్లకు, గోడలకు కరెంటు సరఫరా అయి కరెంట్ షాక్ తగిలిందన్నారు. అదే సమయంలోనే కాలనీలో పెయింటింగ్ పని చేస్తున్న షెక్షా వలికి కరెంట్ షాక్ తగిలి గాయలపాలయారాన్నరు. ఈ సమస్య గురించి కాలనీవాసులు విద్యుత్ శాఖ అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు కాలనీలో పర్యటించి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాస్టల్ ఫీజును తగ్గించాలి

## – ప్రిన్సిపల్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగరంలో ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ ఫీజును తగ్గించాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల రెండు నాలుగు ఆరు సెమిస్టర్ సంబంధించి ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి హాస్టల్ ప్రారంభమైందని, ఏప్రిల్ చివరి వారానికల్లా సెమిస్టర్ పరీక్షలు ముగుస్తాయన్నారు. ఫిబ్రవరి 1 నుంచి ఏప్రిల్ చివరి వారానికి మూడు నెలలు గడుస్తుందన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరూ పేద మధ్య తరగతికి చెందిన విద్యార్థులన్నారు. ఈ సెమిస్టర్ కి సంబంధించి వసతుగృహం ఫీజును పదివేల రూపాయలు చెల్లించాలని విద్యార్థులకు తెలియజేశారు. పేద మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈ సెమిస్టర్ హాస్టల్ వసతి గృహం ఫీజును తగ్గించాలని ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా ఆఫీస్ బేరర్లు నరసింహ యాదవ్, వంశీ ,నగర కార్యదర్శి ఉమామహేష్ ,నాయకులు హరికృష్ణ, ఆనందు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు అభినందన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ( ఏఐఎస్ఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన 10 మోడల్ టెస్ట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంగళవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, అబ్దుల్ ఆలం, అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ రంగస్వామి, డాన్స్ మాస్టర్ జిల్లా అధ్యక్షులు కత్తి విజయ్ కుమార్ , సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య హాజరై మాట్లాడారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మొదటి 25 మందికి బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ జిల్లా మహిళా నాయకురాలు ప్రతిభ భారతి,సుమాంజలి,సంధ్య, సోషల్ మీడియా పవన్ కళ్యాణ్, ఏఐసీసీ టి యు నగర కార్యదర్శి షామీర్, నాయకులు నరసింహ,మహబూబ్ వలి, పాల్గొన్నారు.

# వివాహానికి జట్పిటిసి ఆర్థిక సాయం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని గోరంట్లపల్లి కి చెందిన పురుషోత్తం నాయక్ వివాహనికి మంగళ వారం జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి ఆర్థిక సాయం అందిం చారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ తన వంతు సాయం చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్న జట్పిటిసి కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మోహన్ రెడ్డి, దామోదర రెడ్డి పాల్గొన్నారు.



# చర్మకారులకు గొడుగులు పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని పలువురు చర్మకారులకు మాదిగ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే రామతీర్థ వేసవి ఎండలకు ఉపశమనం కొసం మంగళవారం గొడుగులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాటాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయి అనీ, మా కాలనీలకు కనీసం మౌలికసదుపాయాలు కల్పించడంలో కూడా విఫలం అయ్యాయి అని అన్నారు. అంతే కాకుండా మాదిగలపై దాడులను అరికట్టాలని, మాకు కేటాయించిన నిధులను మా మాదిగల సంక్షేమం కోసమే ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు చర్మకారులకు తగిన సహాయ సహకారాలను అందించాలని కోరారు. తాను సుమారు 12 సంవత్సరాల నుంచి పేద చర్మకారులకు గొడుగులు పంపిణి చేయడమే కాకుండా, వారికి సమాజంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పిస్తూ వారి పిల్లల చదువులకు తగిన సలహాలు సూచనలు ఇస్తూ వారిని చైతన్యవంతులను చేస్తూ ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే యస్ రాము, రామన్న, రామచంద్ర తదితరుల పాల్గొన్నారు.

# మానసరెడ్డికి డాక్టర్ పట్టా



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :అనంతపురం నగరంలోని తపోవనం నగర్ కు చెందిన బి.మధన్‌మోహన్‌రెడ్డి, బి.అఖిల దంపతుల చిన్న కుమార్తె బి.మానసరెడ్డి కర్నూలు గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో వైద్య విద్య పూర్తి చేసుకున్న శుభసందర్భంగా డాక్టరేట్ అవార్డులు అందజేశారు. కర్నూలు మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం రాత్రి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ హాజరయ్యారు. వైద్య విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు చక్కని సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా బి.మానసరెడ్డి మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని, చదువు అనే ఆయుధాన్ని ఉపయోగించుకుని తన జీవితాన్ని ఉన్నతంగా మార్చుకునేందుకు అంచెలంచెలుగా చదివి ఉన్నత స్థానాన్ని పొందానన్నారు. ఈ సందర్భంగా బి.మానసరెడ్డి తన తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు, గ్రామ వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయుని మృతి : నివాళులర్పించిన వైసిపి నాయకులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలో నివాసం ఉండే విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నూలు నాగభూషణం మంగళవారం ఉదయం గుండె నొప్పితో మృతి చెందిన విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేసి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ పి శ్రీధర్ రెడ్డి జెడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి వైస్ ఎంపీపీ రత్నాకరం పార్వతీ పతం జలి ఎంపీటీసీ నీలూరి పద్మావతి ఈశ్వర్ యువ నాయ కులు చిట్ర నారాయణ స్వామి సచివాలయ కన్వీనర్ మిద్ది నాగేష్ గసికవారిపల్లి సర్పంచ్ గోవిందరెడ్డి బుచ్చయ్యగారిపల్లి యువ నాయకులు రవి సున్నపు రాళ్ల రాజు కే నాగభూషణం బీసీ నాయకులు పూల కుంట్ల నాగభూషణ అగ్రహారం బాబు వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికి కంటి వెలుగులు ప్రసాదించడమే లక్ష్యం

**-రోటరీ క్లబ్బు అధ్యక్షులు బి. జయసింహ, కార్యదర్శి డి. నాగభూషణ, ట్రెజరర్ వై.సుదర్శన్ గుప్తా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 10వ తేదీ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ బి. జయసింహ, కార్యదర్శి డి. నాగభూషణ, కోశాధికారి వై. సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో రోటరీ క్లబ్బు శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మా రోటరీ క్లబ్ తరఫున దాదాపుగా 32,500 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. కంటి ఆపరేషన్లకు వచ్చు రోగులు తమ వెంట ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డ లేదా ఓటర్ కార్డు, రెండు జిరాక్స్ కాపీలు, ఫోటోలు మూడు, ఫోన్ నెంబర్తో గల చిరునామాతో రావాలని తెలిపారు. ఈ శిబిరంలో ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్తో పాటు ఉచితంగా అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఏ ఒక్కరూ కూడా ఒక్క రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. వైద్య చికిత్సలతో పాటు కంటి ఆపరేషన్లు కంటి అద్దాలు పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్- శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ- అనంతపురం జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు ఎం. నారాయణమ్మ అండ్ కీర్తిశేషులు చిన్న నారాయణ జ్ఞాపకార్థం వీరి కోడళ్ళు, కుమారులు పార్వతమ్మ అండ్ రామాంజనేయులు యశోద, అశోక్ కుమార్, మనవరాలు మోక్షజ్ఞ వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున ఈ ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ కంటికి కంటి వెలుగును ప్రసాదించుకోవాలని తెలిపారు.

## సిరివరంలో ఓ వ్యక్తి
# ఉరి వేసుకుని ఆత్మహత్య



**లేపాక్షి మేజర్ న్యూస్ :**-మండలం లోని సిరివరం గ్రామంలో మంగళవారం నాడు ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు లేపాక్షి ఎస్సై గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సిరివరం ఎస్సీ కాలనీకి చెందిన ఆదినారా యణ (37సం) గత 18 సంవత్స రాల క్రితం కర్ణాటక వాటం కొత్త పల్లి గ్రామానికి చెందిన నారాయ ణమ్మ అనే మహిళతో వివాహం చేసుకు న్నారన్నారు. వీరికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు శివ 10వ తరగతి చదువుతున్నాడు, రెండవ కుమారుడు అరవింద్ 8వ తరగతి చదువుతున్నాడు. మృతి చెందిన వ్యక్తి టెంకాయల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పెళ్ళికి మునుపే తాగుడుకు బానిసై నట్లు తెలిపారు. తన భార్య నారాయణమ్మ భర్తతో గొడవ పడినప్పుడల్లా ఆదినారాయణ వెంటనే చాకుతో శరీరాన్ని కోసుకుని బెదిరించేవాడన్నారు. దీంతో అతని భార్య భయపడి భర్తను ఏమి అనేది కాదన్నారు. మంగళవారం చిన్న కుమారుడు అరవింద్ పాఠశాలకు వెళ్లడం ఆలస్య కాగా ఆ సమయంలో ఇంటికి చేరిన తన భర్త ఆదినారాయణ తన చిన్న కుమారుడిని ఎందుకు పాఠశాలకు వెళ్లలేదని కొట్టడం జరిగిందన్నారు. వెంటనే తన కుమారుని వెంట తీసుకువెళ్లి పాఠశాలలో వదిలి వచ్చారని అతని భార్య నారాయణమ్మ పేర్కొందన్నారు. తన కుమారుని పాఠశాలలో వదిలి ఇంటికి వచ్చేసరికి తలుపులు మూసి ఉన్నాయన్నారు. వెంటనే తమ ఇంటి చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకొని ఎంత పిలిచినా ప్రయోజనం లేకపోవడంతో వెంటనే ఇంటి వెనకాల ఉన్న కిటికీ నుండి ఇంట్లోకి చూడగా ఫ్యాన్ కు ఉరివేసుకొని ఉండడాన్ని వెంటనే తలుపులు పగలగొట్టి తన భర్త ఆదినారాయణ ను క్రిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందారన్నారు. విషయాన్ని పోలీసులకు తెలిపిన వెంటనే ఎస్సై గోపి, కానిస్టేబుల్ వెంకటరాముడు సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపి తెలిపారు.

## మినరల్ వాటర్
# ప్లాంట్ ప్రారంభం



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద తాగు నీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆలయ ధర్మకర్త పొట్ట పురు షోత్తం రెడ్డి ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ అమడగూరు మండల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి నందించేందుకు మిన రల్ ప్లాంటును ఏర్పా టు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటుచేసిన గోరం ట్ల మండలం బుడిద గడ్డపల్లి గ్రామానికి చెందిన కోటాళ శేషాద్రి రెడ్డి,వనజ దంపతులు ఆలయానికి తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను వితరణ చేశారు. దిగువ అమడగూరు గ్రామ పంచాయతీలోని 16 గ్రామాల ప్రజలు పూజలు చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త చేతులు మీదగా వాటర్ ప్లాంట్ ను ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ భక్తులు, ప్రజల దాహా ర్తిని దృష్టిలో పెట్టుకొని దాదాపు రూ.3.50 లక్షల రూపాయలు వెచ్చించి తాగునీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కావున తాగునీటి సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రజలు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ షబ్బీర్, ఇడగొట్టు శ్రీనివా సులు, జయచంద్ర, వల్లిపి కిష్టప్ప,రాతర రవి,గంగులప్ప, రమణప్ప, రవి,వెంకటరమణ,రమేష్,రామిరెడ్డి,బయ్యరెడ్డి,దొడ్డం మూర్తి,క్రిష్ణా రెడ్డి ,వెంకటేష్ స్వామి,16 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**- ప్రతి వార్డుకు పదిమంది సభ్యులు ప్రచార సారథులు**

**- వైకాపా పరిశీలకులు అశోక్ కుమార్ ప్రసాద్ రెడ్డి**

**మడకశిర మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వంలో లబ్ధి పొందిన ప్రతి కుటుంబాన్ని పలకరించి తిరిగి జగనన్నకు ఓటు వేసి ముఖ్యమంత్రి చేయాలని ప్రతి కార్యకర్త కోరాలని పార్టీ పరిశీలకులు అశోక్ కుమార్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.,ఆర్ అండ్ బి అతిథి గృహంలో వైకాపా నేతలు మంగళవారం నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో పరిశీలకులు పోకల అశోక్ కుమార్, ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డుకు పదిమంది బూత్ కమిటీ సభ్యులను ఏర్పాటు చేసి తద్వారా ప్రచారాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు అదేవిధంగా గ్రామీణ స్థాయిలో సైతం ఇదేవిధంగా ఏర్పాటు చేసుకొని ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమాన్ని కంచిస్తూ ప్రతి నెల పేదవాడి తలుపు తట్టి సంక్షేమాన్ని అందించిన ఘనత ఒక ఈ ప్రభుత్వానికి ఉందని కావున కార్యకర్తలు నేతలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి గట్టిగా వైకాపా విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యకర్తలు నేతలు సమన్వయంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. వైశ్యామ్యాల కు, అభిప్రాయ భేదాలకు తావులేకుండా అందరూ ఒకతటిపై నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కష్టపడే వారిని తప్పకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తిస్తారని కూడా ఈ సందర్భంగా వారు సూచించారు. అనుయాయు లకు, ఆత్మీయులకు అందల మెక్కించి పార్టీ పనితీరు పట్ల చులకన చేసి మాట్లాడితే మాత్రం సహించే పరిస్థితి ఉండదని కావున పని చేసే వారిని గుర్తించి వారి ద్వారానే ప్రచారానికి శ్రీకారం చుట్టాలని కూడా ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు .అంతే కాకుండా ప్రచార సమయంలో తీసుకోవాల్సిన పలు అంశాలపై వారు నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా స్థానిక నేతలు మాజీమంత్రి నర్సే గౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శివకుమార్ ,రంగే గౌడు , రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పోరేషన్ చైర్ పర్సన్ డాక్టరు నళిని నేతలు పాల్గొన్నారు.



## శంఖారావ సభా స్థలిని
# పరిశీలించిన అభ్యర్థి సునీల్



**మడకశిర మేజర్ న్యూస్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువత నేత గురువారం మడకశిరలో ఉమ్మడి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో తలపెట్టిన శంఖారావ సభకు హాజరు కానున్నారు. ఈనేపథ్యంలోనే నియోజక వర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునిల్ కుమార్ టిడిపి, జనసేన శ్రేణులతో మంగళవారం సభ నిర్వహించ తలపెట్టిన స్థలాన్ని ముందుండి పరిశీ లించి, సభ విజయవంతం చేయడంలో భాగంగా జెసిబి వాహనంలో స్థలాన్ని మిట్ట పల్లాలు లేకుండా చదును చేయించే పనుల్లో లీనమయ్యారు. ఈ సంధర్భంగా అభ్యర్థి సునిల్ మాట్లాడుతు యువనేత నారలోకేశ్ గురువారం మధ్యాహ్నం హాజరు అవుతున్నారని విషయాన్ని ఉమ్మడి పార్టీ శ్రేణులు గుర్తురేరిగి అధిఖ సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభాస్థలి పరిశీలనలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న , మాజీ ఎంపిపి అశ్వత్తరామప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మాజీ మునిపల్ వైస్ చైర్మన్ పరమేష్, యువనాయకుడు నాగరాజు , న్యాయవాది త్రిలోక్, తదితరులు పాల్గొన్నారు.